@vaartanews @mvnewstv www.mivaartanews.com

TGBIL/25/A0512

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

MANA MI VARTA NEWS

మంగళవారం
20 అక్టోబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

సంపుటి : 02
సంచిక :108
పేజీలు : 12 వెల : 5/-

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

ఫ్యూచర్ సిటీకి భద్రతా భరోసా

- ఇబ్రహీంపట్నంలో నూతన కార్యాలయానికి శ్రీకారం..
- డీజీపీ సీవీ ఆనంద్, సీపీ తరుణ్ జోషి హాజరు
- 4,337 చదరపు కిలోమీటర్లకు పైగా విస్తరించిన కమిషనరేట్ పరిధి..
- మూడు లా అండ్ ఆర్డర్ జోన్లు, 22 పోలీస్ స్టేషన్లు
- ఇబ్రహీంపట్నంలో కమిషనరేట్‌ను ప్రారంభించిన సీఎం
- మూడు జోన్లు.. 22 పోలీస్ స్టేషన్లతో భద్రతా వ్యవస్థ

హైదరాబాద్

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీకి భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. రాష్ట్రంలో భవిష్యత్తులో విస్తరించనున్న పట్టణ, పారిశ్రామిక ప్రాంతాలకు అనుగుణంగా పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దడంలో భాగంగా ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నూతన కమిషనరేట్ ప్రారంభంతో ఫ్యూచర్ సిటీ పరిసర - మిగతా3లో

భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంతోపాటు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట
- దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీ - సర్వేతో పరిష్కారం
- సాగుదారులను గుర్తించి చట్టబద్ధమైన భూ హక్కుల కల్పన చేస్తున్నాం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్

రాష్ట్రంలో భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో భూ భారతి, రెవెన్యూ శాఖ అధికారులతో - మిగతా3లో

భారత్ ఫ్రాన్స్ కాదు బంగ్లాదేశ్ అంతకన్నా కాదు

- మా డిమాండ్ స్వేచ్ఛాయుత ఎన్నికలే: శశి థరూర్
- పాలన మార్పు కుట్ర ఆరోపణలను కాంగ్రెస్ ఖండించింది
- నిరసనలు, అల్లర్ల మధ్య తేడాను గుర్తించాలన్న కాంగ్రెస్ నేతలు

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు

- మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు
- నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్
- సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్
- తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన
- స్పందించకపోతే పరువు నష్టం సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

హైదరాబాద్

కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. - మిగతా3లో

ఈ వారం దక్షిణాదిలో భారీ వర్షాలు

- దేశంలో అన్ని ప్రాంతాల వాతావరణ పరిస్థితులను ఐఎండీ అంచనా
- ఉత్తర, మధ్య భారతదేశంలో ఈ వారం వాతావరణం పొడిగా ఉంటుంది
- దక్షిణాది రాష్ట్రాల్లో వర్షం పడుతుందని తెలిపింది.
- పశ్చిమ భారతదేశంలో పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, తీర ప్రాంతాల్లో తేమ వాతావరణం

ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సబ్‌కమిటీ

- రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.
- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కార్యాచరణ
- రూ. 20వేల కోట్ల స్పెషల్ ప్యాకేజీ కోసం విజ్ఞప్తి

హైదరాబాద్

ఎల్‌నినో పరిస్థితిని సమీక్షిస్తూ తగిన నిర్ణయాలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాటికి శ్రీహరి సభ్యులుగా కేబినెట్ సబ్‌కమిటీ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం సలహాదారు, మాజీ సీఎస్ రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా కేబినెట్ సబ్‌కమిటీని సమన్వయం చేస్తూ అవసరమైన వివరాలు అందిస్తారని ఉత్తర్వుల్లో ప్రభుత్వం - మిగతా3లో

పొదుపు బాటలో ప్రభుత్వం!

తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్..

- ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల వాడకంపై ఆంక్షలు విధింపు
- పరిశ్రమలకు విద్యుత్ కోతలు ఉండవని స్పష్టం చేసిన సర్కార్
- తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, కార్యాచరణ
- హైదరాబాద్‌లో అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక డ్రైవ్

హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో విద్యుత్, నీటి వినియోగం గణనీయంగా పెరిగింది. మరోవైపు ఉత్పత్తి, లభ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పొదుపు చర్యలతో పాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ మేరకు ఉన్నతాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. పగటి వేళల్లో - మిగతా3లో

ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు.. శాంతికి తాము సిద్ధమే

- శాంతి ప్రయత్నాలకు క్షిపణులే రష్యా సమాధానమన్న జెలెన్‌స్కీ
- రష్యా దాడికి తాము ఎదురుదాడి చేయాల్సి వస్తోందని వెల్లడి
- మిత్ర దేశాల నుంచి క్షిపణి హెచ్చరికలు అందలేదన్న ఉక్రెయిన్

హైదుబాయ్ ఘటన: ప్లంబర్ కథనంపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్

- హైదుబాయ్ విమాన ఘటనపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్
- విమానాన్ని ప్లంబర్ కాపాడాడన్న ప్రచారాన్ని కెప్టెన్ వివరణ
- ఆ సమయంలో విమానాన్ని కాపాడటంపైనే నా దృష్టి ఉంది
- దాడి తర్వాత ఏం జరిగిందో పూర్తిగా గుర్తులేదని వెల్లడి

సంపాదకీయం

బ్రెయిన్ డ్రెయిన్ రివర్స్

డొనాల్డ్ ట్రంప్ దెబ్బకు భారత్ టెక్నాలజీ నిపుణులను మళ్లీ స్వదేశం వైపు అడుగులు వేస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం.. 2026 మొదటి తొమ్మిది నెలల్లోనే సుమారు 12,700 మంది వైట్-కాలర్ టెక్ నిపుణులు అమెరికా నుంచి భారతదేశానికి తిరిగొచ్చారు. గత కొన్ని ఏళ్లుగా పెరుగుతున్న ఈ ధోరణి పెరుగుతోంది. 2023లో 7,200, 2024లో 9,800, 2025లో 15,100 తిరిగి రాగా ఈ ఏడాది ఆల్-టైమ్ రికార్డు నమోదు చేసే దిశగా పయనిస్తోంది. స్వదేశానికి తిరిగొస్తున్న వారిలో అధికులు హైదరాబాద్, బెంగళూరు, పూణే, గుర్గావ్ వంటి ప్రధాన టెక్ నగరాల్లో ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నారు.ఈ భారీ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్‌కు కారణం హెచ్-1బి వీసా నిబంధనల్లో పెరిగిన అనిశ్చితి, గ్రీన్ కార్డ్ కోసం దశాబ్దాల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు , అమెరికా ప్రధాన కంపెనీల్లో సాగుతున్న నిరంతర లేఆఫ్‌లు కారణమని చెబుతున్నారు. వర్క్ వీసాలు పునరుద్ధరణ కాకపోవడం , ఉద్యోగం పోయిన 60 రోజుల్లోగా కొత్త ఉద్యోగం లభించకపోవడంతో ఎంతోమంది అనివార్యంగా స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీనికి తోడు, అమెరికాలో పెరిగిన జీవన వ్యయం, పిల్లల భవిష్యత్తు, కుటుంబ అవసరాలు కూడా ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. భారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు , బహుళజాతి ఐటీ కంపెనీలు అమెరికా అనుభవం ఉన్న నిపుణులను ఆహ్వానిస్తున్నప్పటికీ, ఇక్కడి మార్కెట్ వారికి కొత్త సవాళ్లను విసురుతోంది. స్వదేశానికి వచ్చిన టెక్నీషియన్లు అమెరికాలో పొందిన జీతాలతో పోలిస్తే దాదాపు 65% నుంచి 75% వరకు తక్కువ వేతనాన్ని అంగీకరించాల్సి వస్తోంది. అంతేకాకుండా, ఇప్పటికే దేశీయంగా అందుబాటులో ఉన్న అనుభవజ్ఞులైన స్థానిక టెక్ నిపుణులతో వీరు తీవ్ర పోటీని ఎదుర్కోవాల్సి వస్తోంది.ఏది ఏమైనప్పటికీ, ఈ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ భారత ఐటీ , స్టార్టప్ రంగానికి సరికొత్త శక్తినందిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. గ్లోబల్ ప్రాజెక్టులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ టెక్నాలజీల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నిపుణులు స్వదేశానికి రావడం వల్ల భారతీయ కంపెనీలకు మేధో సంపత్తి, అంతర్జాతీయ అనుభవం లభిస్తాయి. భారత్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే దిశగా ఈ పరిణామం కీలకమైన మలుపుగా మారనుంప్రపంచ టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో ఆందోళన కలిగిస్తున్నాయి. కంపెనీ ఏఐ విభాగం చీఫ్ ముస్తఫా సులేమాన్ ప్రకారం రాబోయే 12 నుంచి 18 నెలల్లో అనేక వైట్ కాలర్ ఉద్యోగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పూర్తిగా ఆటోమేట్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇప్పటివరకు అధిక నైపుణ్యం అవసరమయ్యే కార్యాలయ పనులు, భవిష్యత్తులో నేరుగా ంఎ వ్యవస్థల ద్వారా నిర్వహించబడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా న్యాయపరమైన సేవలు, అకౌంటింగ్, మార్కెటింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి వంటి రంగాలు భారీ మార్పులను ఎదుర్కొనే అవకాశముందని టెక్ నిపుణులు చెబుతున్నారు.సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యంత్రాల సమస్య పరిష్కార సామర్థ్యం, కోడింగ్ వేగం, డేటా విశ్లేషణ కచ్చితత్వం మానవుల స్థాయిని దాటుతున్నాయని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం అనేక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు తమ కోడ్‌లో గణనీయమైన భాగాన్ని ంఎ సహాయంతోనే రూపొందిస్తున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. బిజినెస్ ఇన్‌సైడర్ కథనం ప్రకారం ంఎ వినియోగం చిన్న పనులకే పరిమితం కాకుండా, సంక్లిష్టమైన కార్పొరేట్ ప్రక్రియలను కూడా నిర్వహించే దిశగా వేగంగా విస్తరిస్తోంది. భవిష్యత్తులో కంపెనీల్లో ంఎ ఏజెంట్లు అనే స్వతంత్ర వ్యవస్థలు ప్రవేశించి, మానవ జోక్యం లేకుండానే పనులను పర్యవేక్షించడం, విశ్లేషించడం, వ్యాపార నిర్ణయాలు తీసుకోవడం వంటి బాధ్యతలను నిర్వహించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇప్పటివరకు ంఎ అనేది ఉద్యోగులను సాయపడే ఒక సాధనంగా మాత్రమే భావించబడింది. అయితే ఇప్పుడు అది నేరుగా మానవ ఉద్యోగాల స్థానాన్ని భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తోందనే అభిప్రాయం బలపడుతోంది. ముఖ్యంగా కంప్యూటర్ ఆధారిత పనులు చేసే ఉద్యోగులపై దీని ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక ంఎ రంగంలో ఆధిపత్యం కోసం మైక్రోసాఫ్ట్ భారీ వ్యూహాలతో ముందుకు సాగుతోంది. సంస్థ తన సొంత ఫౌండేషన్ ంఎ మోడళ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఒక ంఎ వ్యవస్థను రూపొందించడం, ప్రస్తుతం బ్లాగ్ రాయడం లేదా పాడ్‌కాస్ట్ రూపొందించడం ఎంత సులభమో అంత సులభంగా మారవచ్చని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. టెక్నాలజీ విప్లవం వేగంగా జరుగుతున్న ఈ సమయంలో, ఉద్యోగ రంగం కూడా పెద్ద మార్పులకు సిద్ధమవుతోంది. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం, ంఎతో కలిసి పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం భవిష్యత్తులో ఉద్యోగ భద్రతకు కీలకమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.దేశంలో వైట్ కాలర్ ఉద్యోగుల నియామకాలు పెరిగాయి. గత ఆగస్టు నెలలో బలమైన వృద్ధిని నమోదు చేసినట్లు ప్రముఖ జాబ్స్ పోర్టల్ నౌకరీ.కామ్ నివేదిక వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన అంటే గతేడాది ఆగస్టు నెలతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో 14 శాతం నియామకాలు పెరిగినట్లు రిపోర్ట్ తెలిపింది. గతేడాది ఆగస్టులో జాబ్ స్పీక్ సూచీ 2664గా ఉండగా అది ఈ ఆగస్టు నాటికి 3028కి పెరిగినట్లు వెల్లడించింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో నియామకాలు జోరు అందుకున్నాయని తెలిపింది.తమ ప్లాట్ ఫామ్‌లో ఉద్యోగ సెర్చ్ ఆధారంగా నెలవారీ రిపోర్టును నౌకరీ డాట్ కామ్ రూపొందించింది. ఆటో రంగంలో రికార్డ్ స్థాయిలో 19 శాతం వరకు వైట్ కాలర్ ఉద్యోగ నియామకాలు జరిగినట్లు తెలిపింది. ఆ తర్వాత హెల్త్ కేర్ రంగంలో 16 శాతం, రిటైల్ రంగంలో 15 శాతం, ఇన్సూరెన్స్ రంగంలో 12 శాతం, ఐటీ రంగాల్లో 11 శాతం మేర నియామకాలు జరిగాయని తెలిపింది. సాఫ్ట్‌వేర్ రంగం పుంజుకోవడం, నాన్- ఐటీ రంగాలు విస్తరించడమే ఉద్యోగ నియామకాలు పెరిగేందుకు కారణమని నౌకరీ నివేదిక పేర్కొంది.

యూత్ పెట్టే పరీక్షలో మోదీ పాసవుతారా?

హార్దిక్ పటేల్ ఎవరికైనా గుర్తున్నాడా? ఒక దశాబ్దం క్రితం వార్తా పత్రికల ఫ్రంట్ పేజీలలోను, టెలివిజన్ ప్రైమ్--టైమ్ ప్రసారాలలోనూ అతడికి చాలా ప్రాధాన్యం లభించింది. 2015లో గుజరాత్‌లో పాటీదార్ సామాజికుల ఆందోళనకు పటేల్ నాయకత్వం వహించినప్పుడు అతడి వయసు 22 సంవత్సరాలే. హార్దిక్ ర్యాలీలు ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కుదిపివేశాయి. దానికి గడ్డు పరిస్థితులను సృష్టించాయి. అవి చివరకు 2016లో ముఖ్యమంత్రి ఆనందిబెన్ పటేల్ నిష్క్రమణకు దారితీశాయి. నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీని సవాల్ చేసిన ఆ యువకుడు ఇప్పుడు మరో బీజేపీ ఎమ్మెల్యే! తిరుగుబాటు నుంచి పాలకపక్షం శ్రేణుల్లోకి హార్దిక్ ప్రస్థానం 'గుజరాత్ మోడల్ ఆఫ్ మేనేజింగ్ డిసెంట్' (భిన్నాభిప్రాయాలు, నిరసనలను అణచివేయడంలో గుజరాత్ విధానం)ను విశదం చేస్తుంది. ఒక ఉద్యమాన్ని రాజ్యాధికారంతో అణచివేసేందుకు మీరు ప్రయత్నించవచ్చు లేదా ఆ ఉద్యమ ప్రధాన నాయకులను అధికార రాజకీయ వ్యవస్థలో భాగస్వాములుగా చేసుకోవచ్చు. నిరసనకారుడు ఒక భాగస్వామిగా మారవచ్చు, ఆందోళనకారుడు అస్మదీయుడు కాగలడు. అయితే ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఇప్పుడు ఎదుర్కోవలసిన ప్రశ్న-- బలవంతపెట్టడం లేదా కలుపుకుపోవడం, లేక ఆ రెండు పద్ధతుల కలగలుపుతో గుజరాత్‌ను పాలించిన రీతిలో విశాల భారత్‌ను పరిపాలించడం సాధ్యమేనా?

ఢిల్లీలో ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళనకారులపై దమనకాండ ఆ సవాల్‌కు ఒక దృష్టాంతంగా నిలుస్తుంది. భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తలపెట్టిన నిరసనలను భగ్నం చేసేందుకు ఢిల్లీ పోలీసులు ముందస్తుగా సీజేపీ నిరసనకారులను నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రజలు నిరసన ప్రదేశానికి చేరకుండా అవరోధాలు కల్పించారు. వందలాది యువజనులను అదుపులోకి తీసుకుని తాత్కాలిక డిటెన్షన్ సెంటర్లకు తరలించారు. ఈ పరిణామాలను కవర్ చేస్తున్న జర్నలిస్టులు కూడా పోలీసు ప్రతాపాలకు గురయ్యారు. సాధారణంగా ద్వైధీభావంతో వ్యవహరించే సుప్రీంకోర్టు సైతం నిరసన తెలిపే స్వేచ్ఛ ఒక ప్రాథమిక హక్కు అని మరోసారి నొక్కి చెప్పిందంటే పోలీసులు వ్యవహరించిన తీరు ఎంత అప్రజాస్వామికంగా ఉన్నదో అర్థమవుతుంది.

ప్రతిపక్షాల మరో అరాచక ఆందోళనను తాము ఎదుర్కొంటున్నట్టు మోదీ సర్కార్ విశ్వసించి ఉండవచ్చు. విపక్షాల నిరసనను పోలీసులతో అదుపుచేయవచ్చని, రాజకీయ దురుద్దేశాలతో ఆ నిరసనకు పూనుకున్నాయని కొట్టివేయవచ్చని కూడా పాలకులు భావించి ఉండవచ్చు. నిరసనల నిర్వాహకులను అరెస్ట్ చేయడం ద్వారా వాటి ప్రభావాన్ని నివారించవచ్చని వారు అనుకుని ఉండవచ్చు. అయితే ఆ అంచనా పూర్తిగా ప్రమాదకరమైన తప్పుడు ఆలోచనే. ఢిల్లీ పరిణామాలు ఈ విషయాన్నే ధ్రువపరుస్తున్నాయి. ఇది సీఏఏ (పౌరసత్వ చట్ట సవరణ) వ్యతిరేక ఆందోళన కాదు. ఆ సందర్భంలో నిరసనకారులను జాతి వ్యతిరేకులు అని అధికార వర్గాలు నిత్యం నిందించాయి. వారిలో ఒకరైన ఉమర్ ఖలీద్ 2020 నుంచి జైలులో ఉన్నాడు. ఇది మూడు కొత్త వ్యవసాయ చట్టాలపై ప్రజ్వరిల్లిన రైతుల ఉద్యమం కూడా కాదు. ఉద్యమించిన రైతులను ప్రభుత్వం తొలుత ప్రతిఘటించింది. వారిలో కొందరు ఖలిస్థానీలు అని కూడా ఆరోపించింది. అంతిమంగా నవంబర్ 2021లో ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకోవడం మోదీ సర్కార్‌కు అనివార్యమయింది. ఈ ఉదంతాలు అన్నీ ప్రజా ఉద్యమాలను ఎదుర్కోవడంలో ప్రభుత్వ సంసిద్ధతను తెలియజేశాయి. ప్రస్తుత ఉద్యమం విసురుతున్న సవాల్ స్వభావాన్ని ప్రభుత్వం అర్థం చేసుకున్నదా లేదా అన్నది ఈ నాటి ఒక ముఖ్యమైన ప్రశ్న.

ఎందుకంటే ఇది కాంగ్రెస్, రాహుల్‌గాంధీ లేదా కొన్ని ప్రాంతీయ రాజకీయ పక్షాలతో వ్యవహరించడమంత తేలికైన విషయం కాదు, బీజేపీకి ఒక శక్తిమంతమైన ఎన్నికల యంత్రాంగం ఉన్నది. గత పదేళ్లుగా ఆ పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి ఎన్నికలలో అప్రతిహతంగా గెలుస్తూ వస్తోంది. ఎన్నికలు వచ్చినప్పుడు సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ ఉన్నా, లేకపోయినా తమ ప్రత్యర్థులతో సమర్థంగా పోటీ పడేందుకు అవసరమైన సమస్త వనరులు తమకు ఉన్నాయనే ధీమా బీజేపీ నాయకులకు ఉన్నది. అయితే ప్రస్తుత సవాల్ ఒక సంప్రదాయ రాజకీయ పక్షం నుంచి వచ్చింది కాదు. రాజకీయ నాయకుల తీరుతెన్నుల పట్ల ఏ మాత్రం సహనం లేని యువ భారతీయులు విసిరిన సవాల్ అది. సంప్రదాయ రాజకీయ ప్రత్యామ్నాయాలను కూడా వారు విశ్వసించరు. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే పాలకులతో ఘర్షణపడినప్పుడు వారు కోల్పోయేది కూడా ఏమీ లేదు. మరి ఇటువంటి యువ భారతీయుల నుంచి సవాల్ ఎదురయినప్పుడు పాలకులు ఎలా ప్రతిస్పందించాలి? వారి ఆగ్రహం పాలకులకు పూర్తిగా ఒక భిన్నమైన రాజకీయ సవాల్‌ను విసిరింది, సందేహం లేదు. ప్రతిస్పందన కూడా భిన్నమైన రీతిలో ఉండితీరాలి. అయితే తాము ఎదుర్కొంటున్న శక్తిని మోదీ ప్రభుత్వం తక్కువగా అంచనా వేసిందని భావించేందుకు ఆస్కారమున్నది. గత మేలో సీజేపీ తొలుత ప్రజాజీవితంలో ప్రత్యక్షమయినప్పుడు ప్రభుత్వమూ, దాని మద్దతుదారులు దానిని కొట్టివేశారు, తేలికగా తీసుకున్నారు. గౌరవప్రదంగా లేని పేరు, మీమ్స్ ఆధారిత రాజకీయాలు దానిని దూషణ భూషణలకు గురిచేశాయి. సీజేపీతో వచ్చే ముప్పు ఏమీ లేదని భావించినందునే జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శనకు దానిని అనుమతించారు. అయితే నీట్ ప్రశ్నపత్రాల లీక్ విషయంలోను, తమ భవిష్యత్తు విషయంలోనూ యువ భారతీయుల వ్యాకులత, ఆగ్రహావేశాలు అంత తేలిగ్గా సమసిపోయేవి కావు. సీజేపీ ఉద్యమం విద్యార్థులు, యువజనులకే పరిమితం కాకుండా విశాల ప్రజాశ్రేణుల మద్దతును పొందింది. నీట్ ప్రశ్నపత్రాల వివాదంపై ప్రభుత్వ ప్రతిస్పందన రాజకీయ పర్యవసానాలకు దారితీసింది. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనివార్యమయింది. ప్రస్తుత ఉద్యమం ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతోంది. ప్రతిపక్షాలు ఉద్యమించీ ఉద్యమించీ అలసిపోయి మిన్నకుండి పోతాయని ప్రభుత్వం భావిస్తుందేమో. కానీ నిరసనకారుల పట్ల పోలీసులు వ్యవహరించిన దృశ్యాలు ప్రజల మనఃఫలకాల నుంచి అంత త్వరగా చెరిగిపోతాయా? యువ నిరసనకారులపై హిందూ రక్షాదళ్ అనే హిందుత్వ బృందం దాడుల విషయమేమిటి? అటువంటి సంఘటనలపై విచారణ తప్పనిసరి. వాటికి జవాబుదారీతనం లేకపోతే ఎలా? మౌనం వహించడం సరికాదు. యువజనులపై పోలీసుదాడుల దృశ్యాలు డిజిటల్ విశ్వంలో వెన్వెంటనే వ్యాపించాయి. ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే టీవీ చానెళ్లు సైతం ఆ ఉదంతాలకు సంబంధించిన వార్తల ప్రసారాన్ని ఉపేక్షించలేకపోయాయి. ఇక్కడ తరాల అంతరం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేయడం నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్న మంత్రులు, రాజకీయవేత్తలు ఉన్న ప్రపంచం... రాజకీయ సమాచారాన్ని స్వతస్సిద్ధంగా సృష్టించి, పంచుకుంటూ, స్పందిస్తున్న యువజనులు ఉన్న ప్రపంచం ఒకటి కావు. అవి పూర్తిగా భిన్నమైనవి. ఒక మంత్రి పక్కా ప్రణాళికతో అత్యంత జాగ్రత్తగా రూపొందించిన సందేశం ప్రజలలోకి విస్తృతంగా వెళ్లవచ్చు. అయితే వారు దానికి ఎలా స్పందించాలో అది నిర్దేశించలేదు. డిజిటల్ ప్రజారంగం ఒక టెలివిజన్ స్టూడియోకు భిన్నమైనది. టీవీ స్టూడియోలో అయితే ఎవరు, ఎప్పుడు మాట్లాడాలో ప్రభుత్వం నిర్ణయించగలదు. డిజిటల్ విశ్వం విషయంలో అటువంటిది కుదరదు. ఈ కారణంగానే ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవల్సిన అవసరమున్నది. ప్రజాస్వామిక జవాబుదారీతనం అనేది ఉద్యోగాలు, ధరల పెరుగుదల, పరీక్షల నిర్వహణ, తమ భావి అవకాశాలపై వ్యాకులతల నుంచి వేరుగా ఉండే అంశం కాదని యువ భారతీయులు భావిస్తున్నారు. ఈ దృష్ట్యా ప్రస్తుత ఆందోళనల పట్ల మోదీ ప్రభుత్వం భిన్న దృక్పథంతో వ్యవహరించవలసిన అవసరమున్నది. భారత్ అంటే కేవలం గుజరాత్ మాత్రమే కాదు కదా. గుజరాత్ నమూనా పూర్తిగా ఒక అత్యంత కేంద్రీకృత రాజకీయ నాయకత్వం ప్రాతిపదికన రూపొందింది. ప్రభావశీల నాయకుడు దానికి కీలకం. ఆయన నేతృత్వంలోని ప్రాబల్య పార్టీ రాజకీయ కథనాలను ప్రభావితం చేస్తోంది. అయితే భారతదేశ వైశాల్యమూ, వైవిధ్యమూ, ప్రజాస్వామిక సంస్థలు మరింత సర్దుబాటు దృక్పథంతో కూడిన నాయకత్వ శైలిని డిమాండ్ చేస్తున్నాయి. ఈ వాస్తవాన్ని అంగీకరించాలి. అంగీకరించడమంటే ప్రతి నిరసన బృందమూ చేసే ప్రతి డిమాండ్‌ను విధిగా ఆమోదించాలని కాదు. శాంతి భద్రతలను కాపాడటమనేది ప్రభుత్వాల చట్టబద్ధ బాధ్యత. నిరసనకారులు హింసాకాండకు పాల్పడినట్టు గట్టి సాక్ష్యాధారాలు ఉన్నప్పుడు అందుకు వారిపై చర్య తీసుకోవల్సిందే. అయితే చట్టాన్ని అమలుపరచడం, భిన్నాభిప్రాయాన్ని ముప్పుగా పరిగణించడం మధ్య మౌలిక తేడా ఉన్నది. ఆందోళనకారులతో చర్చించడం వారి షరతులకు లోబడడం ఎంత మాత్రం కాదు. విమర్శకుల వాదనలను వినేందుకు సుముఖత చూపడం వల్ల అధికారం తగ్గదు. అది అధికారాన్ని మరింత విశ్వసనీయం చేస్తుంది. మరి మేలుతర నిర్ణయాన్ని తీసుకోవడం ఎలా? ప్రతి నిరసన ప్రభుత్వ విధానాన్ని ప్రభావితం చేసేందుకు అనుమతించాలా లేక ఇబ్బందులు కలిగించిన ప్రతి నిరసనను అణచివేయాలా అనే వాటి మధ్య ఒకదానిని ఎంచుకోవడం సరైన నిర్ణయం కాబోదు. భిన్నాభిప్రాయాన్ని అదుపు చేసేందుకు ప్రయత్నించే రాజకీయ నిర్వహణ నమూనా, భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేయడమనేది ప్రజా జీవితంలో ఒక అనివార్య భాగమని ఆమోదించే ప్రజాస్వామిక నమూనా మధ్య ఒక దానిని ఎంపిక చేసుకోవాలి. తదుపరి ఘర్షణ ప్రారంభమయ్యేలోగా నిరసనకారులతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదా లేదా అనేది ఒక ప్రధాన ప్రశ్న. చర్చలు జరిపేందుకు సిద్ధంగా లేనిపక్షంలో నిరసనలు, ప్రతి నిరసనలతో పరిస్థితులు అల్లకల్లోలమయ్యే అవకాశమున్నది. 2027లో తదుపరి అసెంబ్లీ ఎన్నికల క్రమం ప్రారంభమయ్యేదాకా అవి కొనసాగుతాయి. పరిస్థితులు అలా ఉండటం ఎంతమాత్రం శుభసూచకం కాదు.

కాలంతోపాటు మారుతూనే ఉన్నాం!

విప్లవ రచయితల సంఘానికి (విరసం) కాలం చెల్లిందని విక్టర్ విజయ్‌కుమార్ రాశారు (వివిధ, 21.09.2026). విరసం ఏర్పడిన కొత్తల్లో సాహిత్యంలోకి నక్సలైట్లు జొరబడ్డారని, ఆ సంస్థను నిషేధించాలని విశ్వనాథ సత్యనారాయణ, నోరి నరసింహ శాస్త్రి ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పుడు ఏ మర్యాద అడ్డు వచ్చిందో, లేక మరీ అలా అంటే తన ఉదారవాద మేధో ముసుగు తొలగిపోతుందనుకున్నారో తెలియదుగానీ విజయ్‌కుమార్ ఆ మాట అనలేదు. కానీ సంస్థను రద్దు చేసుకోమని, రెండేళ్ల విరామం ప్రకటించమని విరసానికి సలహా ఇచ్చారు. విరసానిది కాల దోషం పట్టని భవిష్యత్ నిర్మాణ ప్రయత్నం. ఈ ప్రయాణంలో తన స్వీయ విమర్శను ప్రచురించిన సందర్భాలు కూడా ఉన్నాయి. తన గురించి పరిశీలకులు ఏమనుకుంటున్నదీ చాలాసార్లు బహిరంగంగానే అడిగి తెలుసుకున్నది. వాటితో తన కార్యాచరణను మెరుగుపరుచుకున్నది. విప్లవానికి నష్టం చేసే సూచనలను చర్చించి పక్కన పెట్టింది. ప్రస్తుతం విప్లవోద్యమం తాత్కాలికంగా ఓడిపోయింది. ఇది మన కాలానికి కొత్త పరిస్థితి. కానీ, చరిత్ర చెప్పే గుణపాఠాలు నేర్వకుండా చరిత్రను మార్చే సృజనాత్మక, మానవీయ, ప్రజాస్వామిక కృషికి మానవాళి పూనుకోలేదు. ఈ క్రమ మంతటా మానవ ఆవిష్కరణలు, సాహిత్యం, కళలు వర్గపోరాట శాస్త్రంలో సంలీనమవుతుంటాయి. తన కాలానికి విరసం ఈ చెమటచుక్కల మేధో సంచిత జ్ఞానానికి వారసురాలు. దీన్ని వదిలేయడమంటే కాడి పడేసి తన దారి తను చూసుకోవడమే. విరసం ఈ పని చేయకపోవడమే విజయ్‌కుమార్‌కు కంటగింపు. ఈ మేధో వాతావరణం అర్థం కాకుంటే, విరసంపై దాడుల స్వభావం గ్రహించలేం. విప్లవ రాజకీయాల అవసరాన్ని తిరస్కరించడమే ఇలాంటివాళ్ల అసలు ఉద్దేశం. విరసం సాహిత్య కృషి లేదన్నది విజయ్ కుమార్ విమర్శా? అయితే వర్గపోరాట రూపాల నూతన వ్యక్తీకరణలుగా ఆనాటి భూషణం 'కొండగాలి', అల్లం రాజయ్య 'కొలిమంటుకున్నది' నుంచి ఇప్పటి పాణి 'అనేక వైపుల', నల్లూరి రుక్మిణి 'చుక్క పొడుపు' దాకా నవలలు, కథలు చదవాలి. సమాజ గమనాలనూ, జీవన సంక్షోభాలనూ, ధిక్కార ఆచరణలనూ విప్లవ సాహిత్యం ఎట్లా చిత్రిస్తున్నదో చదివి చర్చిస్తే చాలా మంచిది. విరసం పత్రికలతో సహా ఈ సాహిత్యమంతా పబ్లిక్ డొమైన్‌లో ఉన్నదే. 'వియ్యుక్క' కథలు ఇంగ్లీష్‌లోకి అనువాదమయ్యాయి. త్వరలో లాటిన్, ఇతర విదేశీ భాషలలోకి వెళుతున్నాయి. మిగతా విరసం ప్రచురణలు ఇంగ్లీషు, హిందీ, పంజాబీ, ఒడియా, తమిళం,

మలయాళం, కన్నడ, బెంగాలీ బాషాల్లోకి అనువాదం అయ్యాయి. విప్లవోద్యమ రచయితలు, విరసం సభ్యులు విప్లవ సాహిత్యోద్యమంలో భాగం. మార్క్సిస్టు- లెనినిస్టు రాజకీయాలకు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలతో ప్రాచుర్యం కల్పించిన సాయిబాబా కవిత్వాన్ని, విరసం పూర్వ కార్యదర్శి కళ్యాణరావు నవలను ముందుపెట్టి ఆ రాజకీయాలపైనే విజయ్‌కుమార్ దాడికి దిగారు. పైగా సామ్రాజ్యవాదం అనే పదమే ఇష్టపడలేదు. దళిత, ఇతర అస్తిత్వాలను విరసానికి పోటీ పెట్టాలని ప్రయాస పడ్డారు. "బ్రాహ్మణీయ" అనే పదం కరపత్రంలో మూడుసార్లే మేం వాడామనేది ఆయన విమర్శ. గత పదేళ్లుగా బ్రాహ్మణీయ హిందూత్వ భావజాల వ్యతిరేక వ్యూహాన్ని సాహిత్య, ఐక్యసంఘటనా రంగంలో నిర్మించే పనిలో విరసం ఉంది. ఇది కులం, పితృస్వామ్యం, సనాతన ధర్మం, బ్రాహ్మణీయ పునాదులపై నిర్మాణమైన ఫాసిజం. కార్పొరేట్ పెట్టుబడి అవసరాలు తీర్చడానికి వచ్చిన ఫాసిజం. ఇది బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం అనీ, కార్పొరేట్ హిందుత్వ ఫాసిజం అనీ విరసం సూత్రీకరించింది. యూరప్ కంటే ఇండియా నిర్దిష్టత చాలా విషయాల్లో భిన్నం. ఇక్కడ భూస్వామ్యానికి కులం ఉంది. అది మతానికి, సంస్కృతికే పరిమితం కాదు. దళారీ, నిరంకుశ బూర్జువాతో కలిసి సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం ఇక్కడ కుల భూస్వామ్యం పని చేస్తోంది. అర్ధ భూస్వామ్య స్వభావం ఇది. పాత భూస్వామ్యం ఇప్పుడు లేకపోవచ్చుగాని, కుల భూస్వామ్య లక్షణాలతో కొత్త పెత్తందారులు గ్రామాల్లో తిష్ట వేసుకున్నారు. కార్పొరేట్, సామ్రాజ్యవాద పరిభాషలో పోస్టు మోడ్నరిజంతో పెనువేసుకుని మాట్లాడుతున్న వాళ్లు పట్టణాల్లో తయారయ్యారు. ఒక పక్క ఫాసిస్టులు ఆచరణలో రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోంటే, ఇంకో పక్క సిద్ధాంత రంగంలో రాజ్యాంగవాదం ప్రబలింది. ఫాసిజానికి వ్యతిరేకంగా ఉదారవాద, పీడిత అస్తిత్వ శక్తులతో కలిసి పని చేస్తూనే, రాజ్యాంగవాదాన్ని సిద్ధాంత స్థాయిలో విరసం ఎదుర్కొంటోంది. అధికారం ఒకేచోట కేంద్రీకృతం కావడం, అతివాద జాతీయవాదం, మనుషుల కంటే దేశం గొప్ప అనే భావజాలమే ఫాసిజం అని విజయ్‌కుమార్ అంటున్నారు. కానీ మన దేశంలో ఫాసిజం అంత స్వల్పమైంది కాదు. ఏది తోస్తే అదే ఫాసిజం అంటే కుదరదు. ఫాసిజం బారి నుంచి సమాజాన్ని, ముస్లిం తదితర సమూహాలను బైటపడేయడానికి ఈ ఆలోచనలు పనికి రావు.

విజయ్‌కుమార్‌కు ఇష్టం లేకపోవచ్చుగాని ప్రభుత్వ విధానాల ద్వారా దళారీ బూర్జువా అనే మాట సమకాలీనంగా ప్రజల అనుభవంలోకి వచ్చింది. సామ్రాజ్యవాదుల ప్రయోజనాలతోపాటు తన ప్రయోజనాలూ తీర్చుకొనే వర్గంగా అది ఎదిగింది. భూస్వామ్యం, దళారీ, బూర్జువా వంటి మాటలకు కాలం చెల్లిపోయిందంటే ఫాసిస్టు వ్యతిరేక పోరాటానికి హానీ తలపెట్టడమే. మారుతున్న సామ్రాజ్యవాద వ్యూహాలకు తగినట్లు సేవ చేస్తున్న దళారీ బ్యూరాక్రటిక్ శక్తులను గుర్తించకపోతే భారత పెట్టుబడిదారీ విధానం అర్థం కాదు. కులం అర్థం కాదు. మరే పీడిత అస్తిత్వం అర్థం కాదు. కొత్త కార్మిక సంపుటి గిగ్ వర్కర్ల ప్రస్తావన విక్టర్ విజయ్‌కుమార్ సరిగ్గానే చేశారు. కానీ, ఆయన ఛీత్కరించే వర్గపోరాట సిద్ధాంతాన్ని, అదనపు విలువ సిద్ధాంతాన్ని ఈ అన్ని మార్పులూ రుజువు చేస్తున్నాయి. ఈ కార్మికుల అనుభవాలను సాహిత్యంలోకి తేవాల్సి ఉంది.

చంద్రపురి కాలనీలో 35 ఏళ్ల సాంప్రదాయం...

ఆనవాయితీగా బతుకమ్మ సంబరాలు

- రంగ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కాలనీ వాసుల ఆత్మీయ వేడుక

చంద్రపురి, అక్టోబర్ 18: (ప్రజాపక్షం ప్రతినిధి)

తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ అంటేనే పూల జాతర.. ఆ పూల జాతరను చంద్రపురి కాలనీ వాసులు గత 35 ఏళ్లుగా ఒకే ఆత్మీయతతో, ఒకే సంప్రదాయంతో కొనసాగిస్తుండడం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తోంది. మల్కాజిగిరి పరిధిలోని చంద్రపురి కాలనీలో రంగ విజయలక్ష్మి ఆధ్వర్యంలో 35 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ బతుకమ్మ వేడుకలు, నేటికీ చెక్కుచెదరకుండా కొనసాగుతున్నాయి. తరాలు మారినా, కాలనీలో కొత్తవారు వచ్చినా, పాతవారు వెళ్లినా బతుకమ్మ సంబరాల ఆనవాయితీ మాత్రం ఆగలేదు.

పూలతో సహజీవనం, పాటతో పరవశం:
ప్రతి ఏటా దసరా నవరాత్రుల సమయంలో కాలనీలోని మహిళలందరూ ఒకే వేదికపైకి చేరుతారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి రకరకాల పూలతో బతుకమ్మను ఎంతో అందంగా పేరుస్తారు. అనంతరం వలయాకారంలో నిలబడి, "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..." అంటూ చప్పట్లు కొడుతూ, ఆటపాటలతో ఆ ప్రాంతమంతా మార్మోగిస్తారు.

విజయలక్ష్మి గారు కేవలం బతుకమ్మను పేర్చడమే కాదు, ఆ పండుగ వెనుక ఉన్న సహజీవనం, ప్రకృతిని ఆరాధించడం, ఆడబిడ్డల క్షేమాన్ని కోరడం అనే సందేశాన్ని కొత్త తరానికి చెబుతూ వస్తున్నారు. అందుకే ఈ వేడుక కేవలం పండుగలా కాకుండా, కాలనీ వాసులందరినీ కలిపే ఆత్మీయ వేదికగా మారింది.

మహిళా ఐక్యతకు ప్రతీక:
ఈ వేడుకల్లో కుల, మత, వయసు తేడా లేకుండా కాలనీలోని మహిళలందరూ పాల్గొనడం విశేషం. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ పట్టు చీరలు కట్టుకుని, బతుకమ్మ ఆటలో లీనమవుతారు. చివరిలో బతుకమ్మను నిమజ్జనం చేసి, ఒకరికొకరు మలిద ముద్దలు పంచుకుని, సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకుంటారు.

పాల్గొన్నవారు: ఈ వేడుకల్లో రంగ ప్రియాంక, రంగ ప్రత్యూష, సౌమ్య, శ్రీ వర్ష, రిత్విక, హరిణి, అఖిల, రమ్య, లక్ష్మి, అనురాధ, అనిత, చంద్రకళ, యాకమ్మ, కుమారి, సుజాత, లింగమ్మ, నవ్య, ప్రభాకర్, రాజశేఖర్, మౌనిక తదితరులతో పాటు కాలనీకి చెందిన వందలాది మంది మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

35 ఏళ్లుగా ఒకే కాలనీలో బతుకమ్మ సంస్కృతిని సజీవంగా ఉంచుతున్న రంగ విజయలక్ష్మి కుటుంబాన్ని, కాలనీ వాసులను పలువురు ప్రశంసిస్తున్నారు.

జై మాతాదీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్

ఆధ్వర్యంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

- ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం

రామంతాపూర్ అక్టోబర్ 19 (మన మీ వార్త):

జై మాతాదీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్న నిర్వాహకులను పలువురు అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ సోమనారాయణ, సెక్రటరీ చుక్కల సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అరవింద్ నగర్ కాలనీ సలహాదారు ఆవులగడ్డ శ్రీనివాస్ యాదవ్, మైస ప్రకాష్, ఏ. లక్ష్మణ్, ప్రేమ్ చంద్, చుక్కల సుమన్, సీహెచ్. లక్ష్మణ్, రాఘవేంద్ర, ప్రణీత్ రెడ్డి, చరణ్ తేజ, సాయికుమార్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

బీరప్పగడ్డ డివిజన్‌లో

అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

బీరప్పగడ్డ, అక్టోబర్ 19 (మన మీ వార్త):

బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. బ్యాంక్ కాలనీలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలకు జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో రాష్ట్రం సస్యశ్యామలంగా వర్ధిల్లాలని, శ్రీ దుర్గామాత ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

బ్యాంక్ కాలనీలోని దుర్గామాత ఆలయం వద్ద ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ వేడుకలను పరిసర కాలనీల ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా బ్యాంక్ కాలనీ పార్కులోని బతుకమ్మ పాండ్‌లో బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు.సద్దుల బతుకమ్మ వేడుకలతో బ్యాంక్ కాలనీతో పాటు బీరప్పగడ్డ పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్

అధ్యక్షుడి ఘనంగా జన్మదిన వేడుకలు

జవహర్ నగర్, అక్టోబర్ 19 :(వార్త ప్రతినిధి)

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలను జవహర్ నగర్ డివిజన్, చంద్రపురి డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా కేక్ కట్ చేసి వజ్రేష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. పేదలకు సేవ చేయడమే నిజమైన పుట్టినరోజు వేడుక అని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో... మాజీ మేయర్, కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ అధ్యక్షులు శాంతి కొటేష్ గౌడ్, చంద్రపురి డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, వివిధ డివిజన్ల కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జవహర్ నగర్ గాంధీనగర్ కాలనీలో

అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

జవహర్ నగర్, అక్టోబర్ 19: (వార్త ప్రతినిధి)

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా కాలనీకి చెందిన ఆడపడుచులంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. అనంతరం మహిళలందరూ వలయాకారంలో నిలబడి, చప్పట్లు కొడుతూ "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అంటూ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు.

ప్రతి ఏటా లాగే ఈ ఏడాది కూడా కాలనీ వాసులంతా కలిసిమెలసి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది. వేడుకల అనంతరం మహిళలు ఒకరికొకరు బతుకమ్మ ప్రసాదాన్ని పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ములుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో

పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్.

మన మీ వార్త అక్టోబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ములుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్ (ణమీూ) -- 30 సీట్లు, డిప్లొమా ఇన్ మెడికల్ స్టెరిలైజేషన్ ఆపరేషన్ టెక్నీషియన్ (ణమీూ) -- 30 సీట్లకు ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రవేశాల కోసం నోటిఫికేషన్‌ను 14.10.2026న విడుదల చేయగా, దరఖాస్తుల స్వీకరణకు 24.10.2026 వరకు గడువు విధించినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను, అవసరమైన ధ్రువపత్రాల ప్రతులతో కలిపి 24.10.2026 సాయంత్రం 5.00 గంటలలోపు ములుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలని సూచించారు. అన్ని కార్యాలయ పని దినాలలో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఆకడమిక్స్ సెక్షన్, ప్రభుత్వ వైద్య కళాశాల యందు దరఖాస్తులు స్వీకరించబడును.

అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన ధ్రువపత్రాలు తదితర పూర్తి వివరాల కోసం ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల అధికారిక వెబ్‌సైట్ ష్ట్రజూం://స్త్రఎఎఎబశ్రీబస్త్రబ.శీతీస్త్ర మరియు తెలంగాణ పారామెడికల్ బోర్డు వెబ్‌సైట్ ఎఎఎ.స్త్రజూఎఎ.వశ్రీఖఅస్త్రుఅఖ.స్త్రశీఙ.అఅ ను సందర్శించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 8008868212, 9502266787 నంబర్లలో సంప్రదించవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

పెద్దలను వదిలి పేదలను వేదిస్తేన్నారు

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నివసించడానికి 50 గజాల భూమిలో ఇళ్ళు నిర్మించుకున్న పేదలను వేదిస్తున్నా అధికార యంత్రాంగం కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్న, కబ్జాలు చేస్తున్న భూ మాఫియాపై చర్యలు తీసుకోవడం లేదని ఆర్ ఎస్ పీ జిల్లా కార్యదర్శి కటారి రాములు అన్నారు. సోమవారం రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాందేవ్‌వాడలోని జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కటారి రాములు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన అనేక మంది ప్రజలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు,రేకుల షెడ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని తెలిపారు. అలాంటి నిరుపేదలను నోటీసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం మానవత్వానికి విరుద్ధమని అన్నారు. రిజర్వ్ ఫారెస్ట్ భూమి అయినా,రెవెన్యూ భూమి అయినా ఇప్పటికే ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఏర్పరచుకొని జీవనం సాగిస్తున్న అర్హులైన పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖలతో సమన్వయం చేసి భూపట్టాలు మంజూరు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా,భారీ ఎత్తున ప్రభుత్వ భూములు,

చెరువులు,ఇతర ప్రజా భూములను ఆక్రమించిన భూబకాసురులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున భూ ఆక్రమణలకు పాల్పడిన వారిని వదిలేసి, కేవలం పేద ప్రజలపైనే చర్యలకు దిగడం వివక్షపూరిత వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూబకాసురులు అక్రమంగా ఆక్రమించిన ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకొని, ఆ భూములను అర్హులైన పేదలకు కేటాయించి డబుల్ బెడ్‌రూమ్ గృహాలు నిర్మించి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఆర్ఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ప్రజా ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పీ నాయకులు పిట్ల నరేష్, గోపాల్ సింగ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీశరన్నవరాత్రులు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి.

మన మీ వార్త అక్టోబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహిషాసురమర్ధిని గా అలంకరించి పూజానాధలు నిర్వహించారు. వరాహ పురాణాన్ని అనుసరించి సిద్ధిధాత్రి దుర్గాక్రమంలో బోధాయనోక్త నవరాత్ర కల్పాన్ననుసరించి శుంభహా దుర్గా క్రమంలోనూ అమ్మవారికి పూజారాధనలు జరిపారు. ఉదయం వసంతోత్సవం చతురన్తసేవ, సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహనసేవ) అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనేక మంది భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. రేపు ఉదయం నవరాత్ర మహోత్సవముల పూర్ణాహుతి నిర్వహించబడుతుంది. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా గోవా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ విశ్వజిత్ రాణే మరియు శ్రీమతి దేవ్యా రాణె, ఎం. ఎల్.ఏ గోవా, ఐశ్వర్య రాణే, అరుంధతి రాణె మరియు కరీంనగర్ వాస్తవ్యులు శ్రీ

యాదా సత్యదీప్-ప్రవళిక దంపతులు, యాదా రూహి తదితరులున్నారు.

ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ మెట్టు సాయి తదితరులున్నారు. పూజానంతరం ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి ప్రసాదములు

అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీ కమటం వేణుగోపాల్, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీమతి మోతుకూరి మయూరి రామేశ్వర్‌రావు, శ్రీమతి చిదర అంజనీదేవి, శ్రీ కల్లూరి పవన్ కుమార్, శ్రీ కారెంగుల సురేష్ బాబు, శ్రీ మాడిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు. రామల సునీత కార్యనిర్వహణాధికారి

హనుమకొండ టీజీపీఎస్సీ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

- టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం

మన మీ వార్త అక్టోబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

అక్టోబర్ 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××), అక్టోబర్ 26న అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పరీక్షలు పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్‌కు అనుమతి లేదు. ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న ఇన్విజిలేటర్‌ను నియమించాలి. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా, అభ్యర్థులకు త్రాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలి. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి. టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన టీజీఎస్పిసి చైర్మన్ తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో ఉద్యోగ నియామకాల కోసం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
సోమవారం హైదరాబాద్ నుండి అక్టోబర్ 24, 26 తేదీల్లో నిర్వహించనున్న టీజీపీఎస్సీ పరీక్షలకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, అభ్యర్థుల తనిఖీలు, సాంకేతిక సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ఇతర మౌళిక వసతులపై టీజీపీఎస్సీ చైర్మన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు.
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ సుమారు ఏడాదిన్నర విరామం అనంతరం ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలు మళ్లీ ప్రాధాన్యత సంతరించుకున్నాయని, ఇకపై వరుసగా పలు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలకు దేశవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత ఉందని, చిన్నపాటి పొరపాటు జరిగినా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.
తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరిధిలో అక్టోబర్ 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××), అక్టోబర్ 26న అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు . ఎన్నికలను ఎంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తామో,

ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలను కూడా అంతే బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో జిల్లా కలెక్టర్లదే కీలక బాధ్యత అని, ప్రతి అధికారి తనకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు.
పరీక్షల నిర్వహణలో చిన్నపాటి లోపం జరిగినా అది మొత్తం యంత్రాంగం వైఫల్యంగా పరిగణించబడుతుందని తెలిపారు.
ప్రశ్నపత్రాల భద్రతకు పటిష్టమైన సాంకేతిక చర్యలు:
ప్రశ్న పత్రాల లీకేజీకి ఎలాంటి అవకాశం లేకుండా టీజీపీఎస్సీ అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోందని చైర్మన్ తెలిపారు. పరీక్షకు కొద్ది గంటల ముందు మాత్రమే ప్రశ్నపత్రాలను ఖరారు చేసే విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. అభ్యర్థులు పరీక్ష సమయం లోనే ప్రశ్నపత్రాన్ని మొదటిసారిగా చూసేలా అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కమిషన్‌కు చెందిన వ్యక్తులు సహా మరెవరూ అభ్యర్థి కంటే ముందుగా ప్రశ్నపత్రాన్ని చూసే అవకాశం లేకుండా సాంకేతిక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.
కంప్యూటర్ ఆధారిత పరీక్షల్లో అభ్యర్థులకు ప్రశ్నపత్రం మొత్తం ఒకేసారి కనిపించదని, కొన్ని ప్రశ్నలను మాత్రమే చూసే అవకాశం ఉంటుందని వివరించారు. పరీక్షలోని ప్రశ్నలు బయటకు వెళ్లకుండా సాంకేతిక భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.
పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు:
పరీక్షా కేంద్రాల్లో పోలీసు బందోబస్తు, అభ్యర్థుల తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని చైర్మన్ ఆదేశించారు. అభ్యర్థులతో పాటు పరీక్షల నిర్వహణలో విధులు నిర్వహించే సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, తనిఖీ కోసం వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకు రాకూడదని స్పష్టం చేశారు.
చీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే నిర్దేశిత నిబంధనల ప్రకారం సెల్‌ఫోన్ వినియోగానికి సంబంధించిన

వెసులుబాటు ఉంటుందని, ఆ వినియోగం కూడా పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఇతరులతో ఏదైనా సమాచారం పంచుకోవాల్సి వస్తే చీఫ్ సూపరింటెండెంట్ ద్వారానే మాట్లాడాలని సూచించారు.
పరీక్షా కేంద్రాల్లో ఎవరు కూడా సెల్‌ఫోన్లు వినియోగించకుండా కఠినంగా పర్యవేక్షించాలని పేర్కొన్నారు.
ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించాలని, ఇన్విజిలేటర్లకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఇన్విజిలేటర్లు సెల్‌ఫోన్లు తీసుకురావడం లేదా వినియోగించడం చేయకూడదని తెలిపారు.
పరీక్షల నిర్వహణకు నిరంతర విద్యుత్ సరఫరా:
పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం తలెత్తకుండా సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని చైర్మన్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, విద్యుత్ కోతలు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.
పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ముందుగానే గుర్తించి నియమించాలని, పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.
అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి:
పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు చైర్మన్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు కనీసం గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు.

ఉప్పల్‌లో ఘనంగా విజయదశమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

- నేడు ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో జమ్మి పూజ, రావణ దహనం, సాంస్కృతిక కార్యక్రమాలు

ఉప్పల్, అక్టోబర్ 19 (మన మీ వార్త):

దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్‌లో విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉప్పల్ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ మున్సిపల్ స్టేడియాన్ని ఉత్సవాలకు సిద్ధం చేశారు. మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు నిర్వహించనున్న విజయదశమి వేడుకల్లో భాగంగా జమ్మి పూజ, రావణ దహనం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఉత్సవాల ఏర్పాట్లను సోమవారం మందముల పరమేశ్వర్ రెడ్డితో పాటు సమితి సభ్యులు పశికంటి నాగరాజు, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సుంకు శేఖర్ రెడ్డి, పాలడుగు సంతోష్, మంద మురళీకృష్ణ రెడ్డి, అమర్, సత్యం, మహిపాల్ రెడ్డి, నాని, జిత్తు, బంటి తదితరులు పరిశీలించారు. కార్యక్రమాలకు వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే ఈ వేడుకల్లో భక్తులు, ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉప్పల్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందముల పరమేశ్వర్ రెడ్డి కోరారు.

టీమ్ ఎం.కే. నగర్ ఆధ్వర్యంలో ఘనంగా చండీ హోమం

- అమ్మవారి అనుగ్రహంతో నగరం, కుటుంబాలు, వ్యాపారాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థన

చిలుకా నగర్ అక్టోబర్ 19 (మన మీ వార్త):

టీమ్ ఎం.కే. నగర్ ఆధ్వర్యంలో అమ్మవారి అనుగ్రహం కోసం చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర హోమం ద్వారా నగరం, కుటుంబాలు, వ్యాపారాలు సుఖసంతోషాలు, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని నిర్వాహకులు మనస్ఫూర్తిగా ప్రార్థించారు. చండీ అంటే తేజస్సు, శక్తికి ప్రతీక అని, ఆదిశక్తి అమ్మవారి కృపతో ప్రతి ఒక్కరిలోని చెడు, భయం, కష్టాలు తొలగిపోయి నూతన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం, శక్తి కలగాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో టీమ్ ఎం.కే. నగర్ మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు.చండీ హోమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన పురోహితులకు, కార్యక్రమంలో పాల్గొన్నవారికి, టీమ్ ఎం.కే. నగర్ సభ్యులందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ హోమంలో సంగి స్వామి యాదవ్, పూరి అనిల్ కుమార్, బేకరీ వనమాల కిరణ్ కుమార్, తాటికంటి సంపత్ కుమార్, ఎం. అరుణ్ కుమార్, వెంగల్ దాస్, నరసింహులు, ఎం. మహేష్, అపాని రమేష్, విశాల్, శుభం, సాయి చిన్న, మదన్ కుమార్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీరామ్, శరత్ రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి దసరా కానుకలు అందజేసిన సర్పంచ్ మాద్రాజు వెంకన్న

ఖానాపురం, అక్టోబర్ 19 (మల్లేష్ మీ వార్త ప్రతినిధి):

గ్రామపంచాయతీ అభివృద్ధిలో నిరంతరం సేవలందిస్తున్న సిబ్బంది సేవలను గుర్తించి సర్పంచుల ఫోరం ఖానాపురం మండల అధ్యక్షుడు ,ధర్మారావుపేట గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న తన ఉదారతను చాటుకున్నారు. దసరా పండుగను పురస్కరించుకుని సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి నూతన దుస్తులతో పాటు పండుగ ఖర్చుల నిమిత్తం నగదును తన సొంత ఖర్చులతో అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి పండుగ వేళ దుస్తులు, నగదు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తమను ప్రోత్సహించిన సర్పంచ్ మాద్రాజు వెంకన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్‌ను సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అనిత, ఉపసర్పంచ్ కొనుకటి రాజు, వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు, మోహన్, కరోబార్ అనిల్, వేద పండితుడు అన్వేష్ శాస్త్రి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

జిహెచ్ఎంసి పెర్మనెంట్ ఉద్యోగుల
సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- కవాడిగూడ జిహెచ్ఎంసి పార్కింగ్ యార్డ్లో ఘనంగా దసరా ఉత్సవాలు

హైదరాబాద్, అక్టోబర్ 19 (మన మీ వార్త):

జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ జన సమితి కృషి చేస్తుందని గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య పేర్కొన్నారు. కవాడిగూడ పార్కింగ్ యార్డ్ లో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇవ్వలకు ముఖ్యఅతిథిగా హాజరైన నరసయ్య ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి లోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. జిహెచ్ఎంసి ట్రాన్స్పోర్ట్ విభాగం అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ జహీర్ మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ విభాగంతో పాటు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అన్ని విభాగాల సమస్యల పరిష్కారానికి కోదండరామ్ నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ పార్కింగ్ యార్డ్ అసోసియేషన్ అధ్యక్షుడు మాధవరెడ్డి,టిపిటి అధ్యక్షుడు ఉప్పర వెంకటేష్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్, రవి,రఫీ,పాండు నాయక్ పర్మెంటు ఉద్యోగస్తుల అసోసియేషన్ నాయకుడు పోచన్న, జన సమితి నగర ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు :
- టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ మల్లేష్ గౌడ్

హైదరాబాద్ అక్టోబర్ 19 (మీ వార్త ప్రతినిధి) :

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యుడు బి. మల్లేష్ గౌడ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధిని అందించాలని ఆకాంక్షించారు.
దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, సమాజంలో ఐకమత్యం, సోదరభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు.

వరంగల్ జిల్లాలో అక్టోబర్ 21 నుంచి ఆర్థిక సమ్మిళిత శిబిరాలు

మన మీ వార్త అక్టోబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్, అక్టోబర్ 15: భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2026 అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 31 వరకు వరంగల్ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ఆర్థిక సమ్మిళిత పథకాల సంతృప్త స్థాయి శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పర్యవేక్షించనున్నారు. ఈ శిబిరాల్లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీ), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్బీవై), అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) వంటి సామాజిక భద్రతా పథకాలలో (పీఎంజేడీవై) నమోదు, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన (పీఎంజేడీవై) కింద బ్యాంకు ఖాతాల ప్రారంభం, పనిచేయని ఖాతాల పునరుద్ధరణ, ఆధార్ అనుసంధానం, రీ-కేవైసీ, నామినీ వివరాల నమోదు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడం వంటి సేవలు అందించనున్నారు. అలాగే సైబర్, డిజిటల్ ఆర్థిక మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరూ సామాజిక భద్రతా పథకాలలో నమోదు చేసుకోవడంతో పాటు, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన కేవైసీ, ఆధార్ అనుసంధానం, నామినీ వివరాల నవీకరణ తదితర సేవలను పొందాలని కోరారు. జిల్లాలోని అన్ని బ్యాంకులు, బ్యాంకింగ్ కరస్పాండెంట్లు, గ్రామ పంచాయతీ అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

పేద మహిళలకు దసరా కానుకగా చీరల పంపిణీ
-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కార్యక్రమం

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (19):

దసరా పండుగను పురస్కరించుకొని పేద మహిళలకు తన సొంత నిధుల నుండి సుమారు వెయ్యి చీరలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవీన్ గుప్తా తన స్వగృహంలో పంపిణీ చేశారు.పండుగ వేళ పేద మహిళల్లో ఆనందాన్ని నింపాలనే ఉద్దేశంతో దసరా కానుకగా చీరలను అందజేశారు.
ఈ సందర్భంగా నవీన్ గుప్తా మాట్లాడుతూ పండుగలను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని,పేదలకు అండగా నిలవడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.సమాజంలోని పేద,నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యం (ఎల్నినో)
కారణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి.

- క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి.

- వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, విద్యుత్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

మన మీ వార్త అక్టోబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యం (ఎల్నినో) కారణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు, సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, విద్యుత్, సంబంధిత అధికారులతో ఎల్నీనోపై తీసుకోవలసిన చర్యలు గురించి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ
ఎల్నీనో ప్రభావం వల్ల మహబూబాబాద్ జిల్లాలో ఈ వర్షాకాలంలో 889.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండే అని, ప్రస్తుతం 679.9 శాతం మిల్లీమీటర్ల మాత్రమే నమోదు అయిందన్నారు,
మొత్తంగా జిల్లాలో మైనస్ 24 శాతం మాత్రమే వర్షపాతం నమోదు అయ్యిందన్నారు,
గత సంవత్సరం ఇప్పటివరకు 1042.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిందన్న అన్నారు,
లోటు వర్షపాతం నమోదు కానీవి జిల్లాలో (10) మండలాలు కాగా, పాక్షికంగా (8) మండలాల్లో మాత్రమే వర్షం పడిందన్నారు,
ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నేపథ్యంలో (ఎల్ ని నో) కారణంగా రైతులు వచ్చే సీజన్లో వరి పంట వేయవద్దని, ప్రత్యామ్నాయ పంటలు అయినా పప్పు దినుసులు, మినుములు, పెసర్లు, వేరుశెనగలు, కందులు, నూనె గింజలు, పొద్దు తిరుగుడు, కుసుమలు, నువ్వులు, తదితర అధిక డిమాండ్ ఉన్న పంటలను పండించాలని తద్వారా అధిక లాభాలు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు, ఈ పంటలకు నీటి వనరులు తక్కువ అవసరం ఉంటాయని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు చేయవచ్చు అని తెలిపారు, ఇటి పంటలను మార్కెటింగ్ చేయుటలో ఉద్యానవన శాఖ, స్వయం సహాయక బృందాల చేత మంచి మార్కెట్ కల్పించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు,

ఈ విషయంలో క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖ, విద్యుత్, తదితర అన్ని విభాగాల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, కరపత్రం, పోస్టర్లు, మెసేజ్ ల రూపంలో ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని తెలిపారు,
ప్రణాళికా ప్రకారం నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, త్రాగునీరు, సాగునీరు అవసరాలకు సరిపడా అంచనాలు గ్రామస్థాయిలో సిద్ధం చేసి ముందుకు సాగాలని, సూచించారు,
విబిజీ రాంజీ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రవేశపెట్టిన పథకాలు ఫామ్ పాంట్, తదితర వ్యవసాయ ఆధారిత పనులు జిల్లాలోని సుమారు 5వేల మంది రైతులకు లబ్ధి చేకూరే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి అమలుపరచాలని తెలిపారు, ఇప్పటికే జిల్లాలోని కొత్తగూడ, గంగారం, బయ్యారం మండలాలలో ప్రవేశపెట్టి అమలుపరచడం జరుగుతుందని అన్నారు,
పంటలకు సరిపడా విద్యుత్తును పొదుపుగా అందించాలని, వసతి గృహాలలో త్రాగునీరు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రెడ్కు సోలార్ పవర్ పాయింట్ లను వినియోగించుకోవాలని, అందుకు తీసుకోవలసిన చర్యల గురించి విద్యుత్ శాఖ వ్యవసాయ శాఖ అన్ని విభాగాల వారు ప్రత్యేక కార్యచరణ ద్వారా ముందుకు సాగాలని తెలిపారు.
వివిధ సామాజిక మాధ్యమాలు, సోషల్ మీడియా, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చేత, కళా ప్రదర్శనలు నిర్వహిస్తూ, సంబంధిత శాఖ వారు రైతుల ఫోన్ నెంబర్లకు నేరుగా మెసేజీలు పంపించాలని కలెక్టర్ సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎల్ నీ నో పై విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో కూడా ఒక రైతు వచ్చే సీజన్లో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముందస్తుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లాలో ఇప్పటికే మిషన్ వైవిధ్యం ద్వారా ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందని, కలెక్టర్ అన్నారు.
జిల్లాలో అక్టోబర్ 22 నుండి నవంబర్ 30 వరకు కెత్ బచావో అభియాన్ మండలాల వారిగా గ్రామాల వారిగా క్లస్టర్ల వారిగా బ్లాక్ ల వారీగా ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమం ద్వారా రైతులలో పూర్తి అవగాహన పెంచి ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
గ్రామాల వారిగా త్రాగునీరు, అవసరాలకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, స్థానిక నీటి వనరులను ఉపయోగించుకోవడం కోసం సిద్ధంగా ఉండాలని, యాక్షన్ ప్లాన్ నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలను ఆదేశించారు.
గ్రౌండ్ వాటర్, వాతావరణ పరిస్థితులు మార్కుల చేర్పుల నివేదికలను ఎప్పటికప్పుడు రైతులకు అందించి అపరి మొత్తం చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పిడి పురుషోత్తం, జిల్లా రెవెన్యూ అధికారిని నాగలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర, ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్నా, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, అడిషనల్ డిఆర్డిఓ మల్లేశ్వరి, విద్యుత్తు, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హనుమకొండ వైద్య సేవలు, నిర్వహణ మెరుగ్గా ఉండాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

- హనుమకొండలోని వెల్ నెస్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మన మీ వార్త అక్టోబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వెల్ నెస్ సెంటర్ లో వైద్య సేవలు, నిర్వహణ మెరుగ్గా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. సోమవారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న వెల్ నెస్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెల్ నెస్ సెంటర్ లోని డెంటల్, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఈఎన్టీ, ఫార్మసీ స్టోర్, ఫార్మసీ, ల్యాబ్, తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించి అక్కడ పేషంట్లకు అందుతున్న వైద్య సేవలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మితను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయా విభాగాలలో ఓపి చూస్తున్న వైద్యులతో కలెక్టర్ మాట్లాడారు. ఓపి సేవల నిమిత్తం వస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని డాక్టర్ సుస్మిత జిల్లా కలెక్టర్ కు వివరించారు. వైద్యులు సిబ్బంది హాజరు పట్టికను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రాంగణంలో ఉన్న టాయిలెట్స్ ను పరిశీలించారు.
ఓపి సేవల కోసం వచ్చిన పేషంట్ల వివరాలు నమోదు చేస్తున్న విధానం, ఫార్మసీలో పేషెంట్లకు మందులను ఏ విధంగా అందిస్తున్నారనేది జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవల నిమిత్తం అక్కడ ఉన్న పేషంట్లతో కలెక్టర్ మాట్లాడారు. మందులు తీసుకునేటప్పుడు జాప్యం జరుగుతుందని, ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ కు పేషంట్లు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వైద్య సేవల నిమిత్తం వచ్చిన పేషెంట్లకు రాసిన మందుల వివరాలను త్వరగా ఆన్లైన్ లో నమోదు చేసి ఇవ్వాలన్నారు. డేటా ఎంట్రీ చేయడం మరింత వేగవంతం కావాలన్నారు. జాప్యం లేకుండా డేటా ఎంట్రీ కోసం అదనంగా కంప్యూటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.
ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి పెండింగ్ దరఖాస్తును వెంటనే పరిష్కరించాలి.

- జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జి.

మన మీ వార్త అక్టోబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం వహించకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వెనువెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఏ దశలోనూ నిర్లక్ష్యం వహించవద్దని, తీసుకున్న చర్యలు, అర్జీల పరిష్కార స్థితిని ఉన్నతాధికారులకు వెంటనే తెలియజేయాలని స్పష్టం చేశారు. సోమవారం నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజావాణి, ప్రజా దర్బార్, గిరిజన దర్బార్తో పాటు మండల, డివిజన్, జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు
ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ వివరాలను ఉన్నతాధికారులకు, ఫిర్యాదుదారులకు సకాలంలో తెలియజేయాలని సూచించారు. దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.
ప్రజావాణి కార్యక్రమంపై ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, గత ప్రజావాణిలో అందిన దరఖాస్తుల పరిష్కార స్థితిని, ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, పరిష్కారం కావాల్సిన అంశాలపై సమీక్షించి, సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. కలెక్టరేట్ లోని ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించి 2, ఇతర శాఖలకు సంబంధించి 2 చొప్పున మొత్తం 4 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ మెడిసిన్ ఆర్గనేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం
జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లం అయ్యప్ప

మన మీ వార్త అక్టోబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

యువ వైద్యులు సేవాదృవదం అలవర్చుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య అధికారి డాక్టర్ అయ్యప్ప దేవీ నవరాత్రులు ఏర్పాటు చేసిన ఉత్సవాలు లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అనుమకొండ వైద్య అధికారి అయ్యప్ప తో డాక్టర్ మేషం మోడీదే ఉప్పు భాస్కర్ రావులు ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ అయ్యప్ప మాట్లాడుతూ యువ వైద్య విద్యార్థులు ఎలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమం లను నిర్వహించడం అభినందనీయమన్నారు యువ వైద్యులు సేవా దృక్పథంతో పనిచేస్తూ వైద్య రుతి గౌరవానికి మరింత వన్నె తేవాలని పిలుపునిచ్చారు ప్రత్యేక అతిథిగా హాజరైన రాష్ట్ర ఫార్మసి కౌన్సిల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్ప భాస్కరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో ఇలాంటి మరిన్ని హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ ఆరోగ్య వైద్య పరమైన అవగాహన సదస్సులను నిర్వహించాలని సూచించారు దేవస్థానం ఈవో సునిత మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం స్వచ్ఛంద హెల్ప్ క్యాంప్ ద్వారా వేల మందికి వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన క్యాంపు నిర్వహకులను అభినందించారు డాక్టర్ మేఘన మాట్లాడుతూ భవిష్యత్తులో నిర్వహించే వైద్య శిబిరాలలోని వైద్య సేవలు అందిస్తూ మెడివిజన్ సంస్థకు సహకరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో నేషనల్ రైటర్స్ కమిషన్ అబ్జర్వర్ డాక్టర్ రాధాకృష్ణ క్యాంపు నిర్వాహక సంస్థ రాష్ట్ర కన్వీనర్ వీరగోని వేణు గౌడ్ వరంగల్ ప్రాంత కన్వీనర్ టి ప్రీతిక రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ డాక్టర్ సాయిరాజ్ డాక్టర్ రుచిత శ్రీనివాస్ తరుణ్ సాగర్ పవన్ కళ్యాణ్ అక్షయ తదితరులు పాల్గొన్నారు. సుమారు 850 మంది భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ
మిషన్ వైవిధ్యం - యాసంగి లో ఆరుతడి పంటల సాగు

మన మీ వార్త అక్టోబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ I.A.S, గారి ఆదేశాల ప్రకారం, మిషన్ వైవిధ్యం – యాసంగి లో ఆరుతడి పంటల సాగు – ఎల్ నినో, వర్షాభావ పరిస్థితుల్లో బోర్లు, బావులు కింద నిత్య ఆదాయం ఇచ్చే మార్కెట్ డిమాండ్ ఉన్న ఆరుతడి పంటలు అయిన ఆయిల్ పామ్, కోకో, వక్క, జాజికాయ, మిరియాలు, కొబ్బరి, కూరగాయలు, ఉల్లి, పండ్ల తోటలు, పూలు, మల్బరీ, మునగ, మొదలైన ఆరుతడి పంటలు సాగు చేయాలి. మహబూబాబాద్ జిల్లాలో ఆరుతడి పంటలు అయిన ఆయిల్ పామ్, కూరగాయలు, ఉల్లి, పండ్ల తోటలు, పూలు, మల్బరీ, మునగ, మొదలైన ఆరుతడి పంటలు సాగు చేస్తూ ఎకరానికి లక్ష రూపాయలు పైగా ఆదాయాన్ని మన రైతులు పొందుతున్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా "పంట మార్పిడి" చేసి ప్రతీ మండలంలో అన్ని రకాల కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పూల తోటలు, మల్బరీ, చిరు ధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతన పంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు కొబ్బరి, కోకో, అవకాడో పంటల సాగుతో అధిక

ఆదాయం.అవసరానికి తగ్గట్టుగా పంటలు సాగు చేయాలి.

పంట మార్పిడి నీ పాటించాలి ప్రతి గ్రామంలో బోర్లు బావులు కింద 50 ఎకరాలలో ఆదాయం ఇచ్చే మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్, కూరగాయలు పండ్లు పూలు, మల్బరీ, ఉల్లి, నూనె గింజలు, చిరుధాన్యాలు,మొదలైనవి సాగు చేయాలి.
సేంద్రియ పద్ధతులు, ప్రకృతి సేద్యం చేయాలి.
ప్రజలు రోజు వారీగా తినే కూరగాయలను ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు,

ప్రోట్రేలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, రైతులు పి.సురేందర్ రెడ్డి, ఎం. మురళి, ఎం. జ్యోతి, ఫీల్డ్ అధికారులు నాగరాజు,అగస్టిన్, తదితరులు పాల్గొన్నారు
(జినుగు మరియన్న),
జిల్లా ఉద్యాన ఉపట్టుపరిశ్రమ అధికారి,
మహబూబాబాద్

మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్
ఆధ్వర్యంలో తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

జవహర్ నగర్, అక్టోబర్ 19: (వార్త ప్రతినిధి)

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

మాజీ మేయర్, జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ డివిజన్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం బోడుప్పల్ లోని దేవి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన ప్రధాన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యకర్తలు భారీ గజమాలతో వజ్రేష్ యాదవ్ ను సత్కరించారు. టపాసుల మోతలు, డీజే దప్పు వాయిద్యాల నడుమ కాంగ్రెస్ శ్రేణుల నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది.

ఈ కార్యక్రమంలో చంద్రపురి డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, సత్యం వంశరాజ్, మాజీ కార్పొరేటర్లు గొడుగు వేణు, మనోహర్ రెడ్డి, కృష్ణ గౌడ్,

సుబ్రహ్మణ్యం శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్, ఏ–బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాట్ల శ్రీనివాస్, జవహర్ నగర్ వైస్ ప్రెసిడెంట్ మాట్ల వినయ్, జనరల్ సెక్రటరీ ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, గజ్వేల్ శంకర్, నాయకం భాస్కర్, వీర్ల భుజంగం, ఓడుపు రామకృష్ణ, బొబ్బిలి మంజుల, విజయరాయ్, గండి సునీత, నంగునూరి అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొలిపాక సాయికిరణ్, చింత విజయ, జూలేక, సోమేశ్ చారి,

ఆర్. రమణ నాయుడు, బద్దిపూడి జాన్, అంగడి బాలరాజ్, అజయ్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిపై డి.ఎస్.పితో పూర్తి విచారణ

– సద్దుల బతుకమ్మ వద్ద డప్పులు కొట్టకపోవడంతో దళితులపై సర్పంచ్ తో సహా అయన అనుచరులు దాడికి పాల్పడిన వారిపై డి.ఎస్.పితో పూర్తి విచారణ చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని అరుంధతీయ బంధుసేవా మండలి మెదక్ జిల్లా అధ్యక్షులు పెద్దింటి సత్యం డిమాండ్

మనోహరాబాద్ అక్టోబర్ 19 మన మీ వార్త ప్రతినిధి.

మండల కేంద్రంలో కొనాయపల్లి పిటి గ్రామంలో బతుకమ్మ పండగకి డప్పులు కొట్టలేదనే విషయంలో సర్పంచ్ మన్నె కళ్యాణ్ వారి అనుచరులతో ముకుమ్మడిగా కలిసి దళితులపై దాడి చేశారని మేము అధికారంలో ఉన్నన్ని రోజులు ఇలానే ఉంటుందని అలాగే ఊర్లో ఎటువంటి పనికైనా డప్పులు అవసరం లేదని, చప్పట్లు కొట్టుకుంటు మా కార్యక్రమాలు మేమే చేసుకుంటామని హెచ్చరించారని మీరు ఏ విషయంలో డిమాండ్

చేయవొద్దని దళితులపై సర్పంచ్ దాడి చేయించారని తెలిపారు. దళితులపై కులం పేరుతో ద్వేషించి కట్టెలతో కొట్టి, కాళ్ళతో తన్ని గాయపరిచారని అలాగే గ్రామ పంచాయతీలో పారిశుద్ధ కార్మికులను మహిళలు అని చూడకుండా కట్టెలతో కొట్టి గాయపరచారన్నారు.

దాడికి పాల్పడిన వారిపై మంగళవారం రోజు దసరా పండుగ ఉన్నందున బుధవారం రోజు గ్రామంలో పూర్తి విచారణ జరిపి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అరుంధతీయ బంధు సేవా మండలి మెదక్ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు.

అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

– పటేల్‌గూడాలో మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

పటాన్‌చెరు, అక్టోబర్ 19, మీ వార్త ప్రతినిధి:

బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్‌గూడాలో మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.బతుకమ్మల చుట్టూ చేరిన మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. మహిళల కోలాహలం, పూల బతుకమ్మల అందాలతో పటేల్‌గూడాలో పండుగ

వాతావరణం నెలకొంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలు సంప్రదాయబద్ధంగా కొనసాగాయి.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ మాట్లాడుతూ.. తెలంగాణ

సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు ప్రజల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తాయని తెలిపారు.పటేల్‌గూడాలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు మహిళల్లో ఆనందోత్సాహాలను నింపడంతో పాటు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పాయి.

పేద మహిళలకు దసరా కానుకగా చీరల పంపిణీ

-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కార్యక్రమం

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (19):దసరా పండుగను పురస్కరించుకొని పేద మహిళలకు తన సొంత నిధుల నుండి సుమారు వెయ్యి చీరలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవీన్ గుప్తా తన స్వగృహంలో పంపిణీ చేశారు.పండుగ వేళ పేద మహిళల్లో ఆనందాన్ని నింపాలనే ఉద్దేశంతో దసరా కానుకగా చీరలను అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ గుప్తా మాట్లాడుతూ పండుగలను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని,పేదలకు అండగా నిలవడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.సమాజంలోని పేద,నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గామాత పూజలో పాల్గొని రూ.21 వేల విరాళం అందజేసిన కాంగ్రెస్ నాయకుడు నవీన్ గుప్తా

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (19):

దుర్గామాత పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవీన్ గుప్తా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల నిర్వహణకు రూ.21 వేల విరాళాన్ని అందజేశారు.భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. పండుగల సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్, కార్యకర్తలు,దుర్గామాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎస్సై పోచంపల్లి సతీష్

చిట్యాల, అక్టోబర్ 19 (మీ వార్త :

నేడు జరుపుకునే విజయదశమి (దసరా) పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని చిట్యాల సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోచంపల్లి సతీష్ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన దసరా వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గొడవలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. పండుగ ముసుగులో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామాలు పట్టణ పరిధిలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినా మద్యం సేవించి ఘర్షణలకు దిగినా కఠిన చర్యలు తప్పవన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా ఉంటాయని మద్యం తాగి బైకులు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తాం అన్నారు. వాట్సాప్ ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో సమాజంలో చిచ్చుపెట్టే లేదా రెచ్చగొట్టే సందేశాలు పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతి లేకుండా అధిక శబ్దాలతో కూడిన డీజేలు ఉపయోగిస్తే సీజ్ చేసి నిర్వాహకులపై చట్టరీత్యా చర్యలు చేపడతాం అన్నారు. పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సతీష్ కోరారు.

వజ్రేష్ యాదవ్ కు పూలమొక్క అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా

జవహర్ నగర్, అక్టోబర్ 19 (వార్త ప్రతినిధి):

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు బోడుప్పల్ లోని దేవి కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా ఆయనకు పూలమొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వజ్రేష్ యాదవ్ నిండు

నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి, ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

హబ్సీగూడ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

- నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు.. డివిజన్ ప్రజలపై అమ్మవారి కృప ఉండాలని ప్రార్థన

హబ్సీగూడ, అక్టోబర్ 19 (మన మీ వార్త):

హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 1లోని శ్రీ మహంకాళి రామమందిరంలో నిర్వహిస్తున్న అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అమ్మవారి కృపాకటాక్షాలు హబ్సీగూడ డివిజన్ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గన్నారం విజయ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల లక్ష్మీనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, సుమన్ నాయక్, ఉత్సవ కమిటీ సభ్యులు నిరూప్, నాని, బబ్లీ, ప్రేమ్, బలరాం, కిరణ్, అనిల్ కుమార్, అభి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరి అరెస్ట్

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి) :-

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ 1వ టౌన్ ఎస్ హెచ్ వో బూక శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ హెచ్ వో మాట్లాడుతూ ఆదివారం రాత్రి రైల్వేస్టేషన్ వద్ద తనిఖీలు చేపడుతుండగా పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించిన నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్ తాండకు చెందిన సలావత్ శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకున్నామన్నారు.అతన్ని వద్ద తనిఖీ చేయగా 4.368 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సలావత్ శ్రీనివాస్ ను విచారించగా ఒడిశాకు చెందిన పరిమల్ హర్దాల్ వద్ద గంజాయి కొనుగోలు చేసి నాందేడ్‌కు చెందిన వాహిద్ ఖాన్ పాషాకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గంజాయి అక్రమ వ్యాపారంలో ఆటోనగర్ కు చెందిన ఇబ్రహీం ఖాన్, కామారెడ్డి జిల్లా గాంధారికి చెందిన నునావత్ మోహన్ ప్రోత్సహించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఈ కేసులో ఇబ్రహీం ఖాన్‌ను సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు. ఈ కేసులో మిగిలిన నిందితుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

హనుమకొండ ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త అక్టోబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

విజయదశమి(దసరా)పర్వదినం జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, సంతోషాలకు, విజయాలకు నాంది పలకాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ప్రజలందరికీ దసరా పండుగ శు భాకాంక్షలను జిల్లా కలెక్టర్ సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతనోత్సాహాన్ని, సుఖసంతోషాలను, శాంతి సౌభాగ్యాలను నింపాలని కోరారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

మాజీ జెడ్పిటిసి భర్త ను పరామర్శించిన గండ్ర సత్యనారాయణ రావు

అక్టోబర్ 19/10/2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలం చెన్నాపూర్ గ్రామంలోని మాజీ జడ్పీటీసీ సాయిని విజయ భర్త సాయిని ముత్యం ఇటీవల కంటి ఆపరేషన్ జరిగినందున భూపాలపల్లి మీూా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వారి వెంట. ఎన్ ఎస్ ఆర్. నడిపెల్లి విజ్జన్ రావు. పత్తి ప్రభాకర్ కృష్ణయ్య ముదతనపల్లి శంకర్ వారి నివాసనికి వెళ్లి ముత్యం ఆరోగ్య సమస్యలు తెలుసుకొని పరామర్శించరు వారి వెంట గ్రామ సర్పంచ్ పల్లెబోయిన బిక్షపతి.ఉప సర్పంచ్ తోట సారంగపాణి అల్లే దేవెందర్.అల్లే శంకర్ తౌటు అశోక్. పల్లెబోయిన రాజేందర్.ముప్పు అనిల్. తోట కుమారస్వామి కొసరి కట్టయ్య గటికే ప్రకాష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- రంగలీల మైదానంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్

మన మీ వార్త అక్టోబర్ 19 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్‌లోని రంగలీల మైదానంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాల ఏర్పాట్లను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. రావణాసుర వధ కార్యక్రమం సందర్భంగా అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, దసరా ఉత్సవ కమిటీ సమన్వయంతో పనిచేస్తూ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా విజయవంతం చేయాలని కోరారు.

శివాలయాన్ని దర్శించుకున్న రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్నలి

అక్టోబర్19.10.2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని పురాతన శివాలయాన్ని ఈరోజు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్న దర్శించుకున్నారు. వారి వెంట పరకాల మండల ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఈ సందర్భంగా ఆలయంలో శివయ్యకు ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని, పరకాల ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘం నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

- పెద్దాపూర్‌లో నవరాత్రోత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు

అక్టోబర్ 20,10, 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

ఆధ్యాత్మికతతో పాటు గ్రామీణ ఐక్యతను చాటిచెప్పే పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. .ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రోత్సవాల్లో సోమవారం ఉదయం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. దైవభక్తితో నిర్వహించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు గ్రామస్తుల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప వేదికలని అన్నారు. దుర్గామాత కరుణాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరగాలని, గ్రామాల్లో సిరిసంపదలు వెల్లివిరియాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.

నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యాలు నిండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమ దుర్గామాత దీక్షాపరులు, భక్తులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పటేల్‌గూడలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- కుటుంబ సభ్యులతో కలిసి భారీ పూల బతుకమ్మతో పాల్గొన్న బీరంగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్

పటాన్‌చేరు, అక్టోబర్ 19 (మీ వార్త ప్రతినిధి):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను అమీన్‌పూర్ మండలం బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్‌గూడ గ్రామంలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తీసుకుని చెరువు కట్ట వద్దకు చేరుకున్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య పూల పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు.ఈ వేడుకల్లో బీరంగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. తమ ఇంటి నుంచి ప్రత్యేకంగా భారీ పూల బతుకమ్మను తీసుకువచ్చి కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో సందడి చేశారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలకు, ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, ప్రకృతిని ఆరాధించే పవిత్ర సంప్రదాయంగా, మహిళల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందని ఈర్ల రాజు ముదిరాజ్ పేర్కొన్నారు. తెలంగాణ నేలపై సహజంగా లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరీదేవిని ఆరాధించడం మన సంస్కృతిలోని గొప్పతనాన్ని చాటుతుందన్నారు. ప్రకృతిని ప్రేమించడం, పూలను పూజించడం, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలంతా కలిసి పండుగను జరుపుకోవడం బతుకమ్మ ప్రత్యేకత అని తెలిపారు.తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. పూలలో ప్రకృతి అందం, బతుకమ్మలో తెలంగాణ ఆత్మ, మహిళల చిరునవ్వుల్లో సంస్కృతి వైభవం ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు గ్రామ ప్రజల మధ్య ఆత్మీయతను, ఐక్యతను మరింత పెంపొందిస్తాయని తెలిపారు.తెలంగాణ ఆడపడుచులందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, ప్రతి ఇంటా ఆనందం నిండాలని గౌరీదేవిని ప్రార్థిస్తున్నట్లు ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు. మహిళా సోదరీమణులందరికీ హృదయపూర్వక సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.

రాబిన్ హుడ్ పండుగ సాయన్న విగ్రహ భూమి పూజ కార్యక్రమం

లక్ష్మణ్ చందా, అక్టోబర్ 19 (మన మీ వార్త)

లక్ష్మణ్ చందా మండల కేంద్రంలో ప్రజా వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న విగ్రహ భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మణ్ చందా మండల ముదిరాజ్ నాయకులు సర్పంచ్ కవిత, రాజు ఉప సర్పంచ్ వర్షా, రవి, జీపీ సెక్రెటరీ మల్లాపూర్ సర్పంచ్ బిమేష్ ముదిరాజ్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ ,యాటకారి సాయన్న, ముదిరాజ్ రామగిరి, రవీందర్,మాజీ ఎంపిటిసి కూన పోశెట్టి, యువ నాయకులు వినేష్,అశోక్,శ్రీనివాస్, లక్ష్మణ్,ప్రవీణ్, సందీప్,రాకేష్,మచ్చేందర్,సిహెచ్.రాజు,రజనీకాంత్, సురేష్, పాతర్ల హరీష్, ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

టీ.జీ.పీ.ఎస్.సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

నిజామాబాద్ : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 26వ తేదీలలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీ.బీ.టీ) విధానంలో జరుగనున్న పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలిలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సైంటిస్టు (అనలిస్ట్), అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ ద్వారా ఈ నెల 24, 26 తేదీలలో పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులతో సమీక్ష జరిపారు. పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ సెంటర్ లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. 24న అసిస్టెంట్ సైంటిస్టు పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని అన్నారు. 26వ తేదీన కూడా అవే సమయాలలో అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్ లలో పరీక్షలు జరుగుతాయని వివరించారు. జిల్లాలో 24వ తేదీ నాటి పరీక్షకు 90 మంది అభ్యర్థులు, 26వ తేదీ నాటి పరీక్షకు 190 మంది హాజరు కానున్నారని తెలిపారు. కాపీయింగ్, లీకేజీలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు అనుక్షణం నిశిత పర్యవేక్షణ జరుపుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్దిష్ట సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉదయం పరీక్షకు సంబంధించి ఉదయం 8.00 గంటల నుండే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారని, నిమిషం ఆలస్యం అయినా అనుమతించబడరని తెలిపారు. మధ్యాహ్నం సెకండ్ సెషన్ పరీక్షకు సంబంధించి 12.30 గంటల నుండి లోనికి అనుమతించడం జరుగుతుందని, 2.00 గంటలకు గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం లోనికి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వంటివి తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా సమయం ప్రారంభం నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్లకూడదని తెలిపారు. కాగా, పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ విధుల్లో పాల్గొంటున్న అధికారులు, సిబ్బందికి సంబంధించిన బంధువులు ఎవరూ పరీక్ష రాయడం లేదని వారి నుండి ధృవీకరణ పత్రం తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఏ చిన్నపాటి అవాంతరం, గందరగోళానికి తావు లేకుండా సాఫీగా పరీక్షలు జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కొనసాగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్కో ఎస్.ఈ ని ఆదేశించారు. సమయానుకూలంగా రవాణా వసతి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రంలో వైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలని, తాగునీరు, టాయిలెట్లు తదితర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 24మంది అభ్యర్థులకు ఒకరు చొప్పున ఇన్విజిలేటర్లను నియమించాలని, చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరు కూడా పరీక్షా కేంద్రం లోనికి సెల్ ఫోన్ తీసుకువెళ్లకూడదని స్పష్టం చేశారు. అధికారులు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పక్కాగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ట్రైనీ కలెక్టర్ సురేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ లిట్మస్ టెస్ట్

హైదరాబాద్ : రాజకీయం ఎపుడూ ఒకేలా ఉండదు. అది మారుతూ ఉంటుంది. ప్రజాభిప్రాయం నిరంతరం గతులు మార్చుకుంటుంది. 2023లో కేసీఆర్ ఓడిపోగానే ఆయన పని అయిపోయింది అని అన్న వారు ఉన్నారు. 2024 లో లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి ఒక్క పార్లమెంట్ సీటు కూడా రాలేదు, ఆ తరువాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రెండు ఎమ్మెల్యే సీట్లకు జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ కి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. కానీ అది నిజం కాదని తాజాగా ఖైరతాబాద్ లో ఒక ప్రముఖ సర్వే సంస్థ ఆర్ఆర్ నిర్వహించిన దాంట్లో తేలింది. ఇందులో విశ్లేషణలు చూస్తే కనుక బీఆర్ఎస్ దే మరోసారి తెలంగాణాలో అధికారం అన్నది తేలుతోంది. లిట్మస్ టెస్ట్ గా రేపు జరగబోయే ఖైరతాబాద్ ఉప ఎన్నికల ఫలితం ఉండబోతోంది అని ఈ సర్వే స్పష్టం చేసింది. తరువాత సీఎం ఆయనే : ఖైరతాబాద్ ఉప ఎన్నికల గురించి జనాభిప్రాయాన్ని ఆర్ ఆర్ సర్వే చాలా లోతుల్లోకి వెళ్ళి రాబట్టింది. దానిలో కేసీఆర్ పాలన గురించి జనాలను ప్రశ్నించినపుడు అత్యధిక శాతం ఆయన హయాంలో బాగుంది అని చెప్పారు. అంతే కాదు 2028 లో జరిగే ఎన్నికల్లో సీఎం ఎవరు అంటే కేసీఆర్ అని ఏకంగా 53.84 శాతం మంది ఓటేశారు. ఇక ప్రస్తుతం సీఎం గా ఉన్న రేవంత్ రెడ్డికి 20.87 శాతం మద్దతు తెలిపితే బీజేపీ ఫైర్ బ్రాండ్, కేంద్ర మంత్రి బండి సంజయ్ తదుపరి సీఎం అంటూ కేవలం 14.30 మంది చెప్పారు. మరో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి 4.39 శాతం లభించింది. ఈ సర్వే ప్రకారం చూస్తే కనుక అందరి కంటే చాలా దూరంలోనే కేసీఆర్ నిలిచి తెలంగాణా ప్రజల అభిమానం అందుకున్నారు అని అర్ధం అవుతోంది. అంతే కాదు కేసీఆర్ పరిపాలన ఉత్తమంగా ఉందని, అభివృద్ధి సంక్షేమం ఆయన హయాంలోనే బాగా జరిగాయని ఖైరతాబాద్ జనాలు బల్ల గుద్ది మరీ చెప్పారు. ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే రెండు సార్లు సీఎం గా చేసిన కేసీఆర్ కి మద్దతుగా 57.14 శాతం మంది నిలిచారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి రెండున్నరేళ్ళ పాలన బాగుందని 21.97 శాతం మంది మాత్రమే మద్దతు ఇవ్వడం విశేషం. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తాము చెప్పుకుంటున్నట్లుగా తెలంగాణాలో అభివృద్ధి సంక్షేమం పట్ల జనం అంత సంతృప్తిగా లేరు అన్నది రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఒక కీలక నియోజకవర్గం. రాజకీయంగా చైతన్యవంతమైన ఖైరతాబాద్ లో ఓటర్ల మనోభావాలు తెలియచేశాయని అంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కంటే ఎన్నికల హామీల అమలుతో సక్రమంగా పనిచేసింది అని ఆర్ఆర్ సర్వే ప్రకారం జనాలు కితాబు ఇస్తున్నారు. బీఆర్ ఎస్ సర్కార్ ఇచ్చిన మాట మేరకు హామీలు నెరవేర్చింది అని 54.94 శాతం మంది చెబుతూ జై కొట్టారు. అదే కాంగ్రెస్ ఎన్నికల హామీల విషయంలో అంత కచ్చితంగా అమలు చేయడం లేదన్న భావనలో జనాలు ఉన్నారనడానికి ఆ పార్టీకి 19.78 శాతం ప్రజల మద్దతు దక్కడం ఒక ఉదాహరణగా చూడాలని అంటున్నారు. లిట్మస్ టెస్ట్ అంటే అన్నంలో ఒక మెతుకుని పట్టడం లాంటిది. ఖైరతాబాద్ లో ఉప ఎన్నికలు జరగలేదు. జనం మూడ్ ఇదీ అని ఆర్ఆర్ సర్వే తన నివేదిక బయటపెట్టింది. దాని ప్రకారం చూస్తే అక్కడ ఉప ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ అభ్యర్థి గెలుస్తారు అని 36.89 శాతం ఓటు షేర్ దక్కుతుందని ఈ సర్వే వెల్లడిస్తోంది. అదే కాంగ్రెస్ కి 34.78 శాతం ఓటు షేర్ దక్కి రెండో ప్లేస్ లో ఉంటుందని తేటతెల్లం చేసింది. ఇవన్నీ పక్కన పెడితే గత రెండున్నరేళ్ల బట్టి కేసీఆర్ అయితే జనంలో లేరు, ఆయన పెద్దగా సభలు సమావేశాలు కూడా నిర్వహించలేదు. కానీ ఆయన తదుపరి సీఎం అని జనాలు అంటున్నారు. అలాగే బీఆర్ ఎస్ హామీలు బాగా నెరవేర్చింది అని సమర్ధిస్తున్నారు. సరికొత్త రాజకీయ సరళిగా : బీఆర్ఎస్ పాలన బెస్ట్ అని ప్రశంసిస్తున్నారు. మరి ఎన్నికల ముందు కనుక కేసీఅర్ జనంలోకి వచ్చి ప్రచారం చేస్తే ఇంకా ఈ సానుకూలత పెరుగుతుందని అంటున్నారు. ఏది ఏమైనా ఆర్ ఆర్ సర్వే అయితే జనం నాడిని పట్టుకుంది అని అంటున్నారు. అధికార పార్టీలకు యాంటీ ఇంకెంబెన్సీ అన్నది పెరగడం ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఒక సరికొత్త రాజకీయ సరళిగా ఉంది. ఒక అయిదేళ్లకు మాత్రమే ప్రభుత్వాన్ని జనాలు ఎన్నుకుంటున్నారు. రెండోసారి చాన్స్ ఇచ్చేందుకు ఇష్టపడడం లేదు, అది తమిళనాడులో ఇటీవల ఎన్నికల్లో వెల్లడైంది. ఏపీలో వరుస మూడు ఎన్నికల్లో అలాగే జరిగింది. రేపటి ఎన్నికల్లో తెలంగాణాలో అదే జరుగుతుందా అంటే ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే అవును అన్న మాట వస్తోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

తెలంగాణ కరెంట్ సంక్షోభం

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలకు పరిష్కారాల కంటే కారణాలను వెదకడానికే ప్రయత్నిస్తోంది. అప్రకటిత విద్యుత్ కోతలు, విద్యుత్ సరఫరాలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలపై అధికార కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ చీఫ్ ఇంజనీర్‌ను సస్పెండ్ చేయడం, ప్లాంట్‌లో ఉత్పత్తి నిరంతర పర్యవేక్షణ కోసం ఏకంగా ఐదుగురు ఐఏఎస్ అధికారులను డిప్యూట్ చేయడం వంటివి సమస్య పరిష్కారానికి కాకుండా.. ఓ నరేషన్ కోసం అన్నట్లు ఉన్నాడన్న అభిప్రాయం వినిపిస్తోంది.అసలు సమస్యకు అధికారులను మాత్రమే బాధ్యులను చేస్తూ ప్రభుత్వం తప్పుకునే ప్రయత్నం చేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సస్పెండ్ అయిన అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెబుతున్న పాలకులు, సదరు అధికారికి గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు ఉంటే అసలు అంత కీలకమైన స్థానంలో ఎందుకు కొనసాగించారనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే విద్యుత్ రంగంలో తలెత్తుతున్న ప్రతి సమస్యకూ అధికారుల నిర్లక్ష్యం , గత ప్రభుత్వ సానుభూతిపరుల కుట్ర ఉందనే ప్రకటనలు చేస్తూ వస్తోంది. మొదట్లో నమోదైన అప్రకటిత విద్యుత్ కోతల సమయంలోనూ కొందరు సిబ్బంది కావాలనే కోతలు విధిస్తున్నారనే ఆరోపణలు చేశారు. ఒకవేళ క్షేత్రస్థాయి వ్యవస్థలో అటువంటి అనుమానాలు నిజంగానే ఉంటే, మూడేళ్ల కాలంలో పాలనా వ్యవస్థపై పట్టు సాధించడంలో, తమ మాట వినేలా యంత్రాంగాన్ని సమాయత్తం చేయడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.విద్యుత్ సంక్షోభం , ప్లాంట్లలో ఉత్పత్తి మందగమనానికి కేవలం ఒక్క అధికారిని సస్పెండ్ చేసి, ఐఏఎస్ అధికారులను పర్యవేక్షణకు పంపితే సమస్య శాశ్వతంగా పరిష్కారం కాదని రంగానికి చెందిన నిపుణులు విశ్లేషిస్తున్నారు. బొగ్గు సరఫరా వ్యవస్థ, భోపాల్ హెవీ ఎలక్ట్రికల్స్ పనుల పురోగతి, మెయింటెనెన్స్ సమస్యలు , బొగ్గు బంకర్లలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలు వంటి అనేక కార్యాచరణ సవాళ్లను సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమై, చివరకు నిందను అధికారులపై నెట్టేయడం సమర్థనీయం కాదని విమర్శకులు మండిపడుతున్నారు. సమర్థులైన అధికారులను సరైన స్థానాల్లో నియమించుకోలేకపోవడం , పాలనాపరమైన పర్యవేక్షణ కొరవడటం ప్రభుత్వ నిర్వహణా లోపమే తప్ప వేరొకటి కాదనే వాదన బలంగా వినిపిస్తోంది.రాజకీయ ఆరోపణలు, సస్పెన్షన్ల చర్యలు కేవలం కారణాలు అవుతాయి కానీ.. పరిష్కారం కాదు. విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తిని పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రతి లోపానికీ అధికారులను లేదా ప్రతిపక్షాలను బాధ్యులను చేస్తూ పోతే, అది ప్రభుత్వ ప్లానింగ్ లోపాలను కప్పిపుచ్చే ప్రయత్నంగానే ప్రజలు భావిస్తారు. ప్రజలు వాతావరణ పరిస్థితుల్ని .. ఎల్‌నినోను అంచనా వేసి పాపం ప్రభుత్వం అనుకోరు. ఎందుకంటే వారికి కష్టం వస్తే ప్రభుత్వాన్నే మొదట తిట్టుకుంటారు.

చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి

- ప్రజలందరికీదసరా పండుగశుభాకాంక్షలు
- బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్

చిట్యాల అక్టోబర్ 19 మీవార్త

చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి వేడికగా ప్రాచుర్యంలోకి వచ్చిందని బిజెపి మండల అధ్యక్షులు చిట్యాల గ్రామ ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. చరిత్ర ఆధారంగా చెడుపై మంచి సాధించినందుకు సంకేతం గానే ప్రజలు విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రజలు నవరాత్రిఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేయడం గొప్ప విషయం అన్నారు. సమాజం లో దైవ అనుగ్రహంతోనే మానవజాతి మనుగడ ఉంటుందని వెంకటేష్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విజయదశమి వేడుకలు జరుపుకోవాలని సూచించారు. జమ్మి చెట్టు కొమ్మ పాలపిట్ట ల సాక్షిగా ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందోత్సవాలు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి మరియు దీపావళి శుభాకాంక్షలు బుర్ర వెంకటేష్ గౌడ్ తెలిపారు.

బీరంగూడ డివిజన్‌లో
శ్రీ త్రిశక్తి దేవస్థానంలో ఘనంగా పల్లకి సేవ

పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

పటాన్‌చెరు, అక్టోబర్ 19 (మీ వార్త ప్రతినిధి):

మంజుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో.. బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ త్రిశక్తి దేవస్థానంలో సోమవారం పల్లకి సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ప్రతిష్ఠించి భక్తుల సమక్షంలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పల్లకి సేవలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పల్లకి సేవ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తుల నామస్మరణలు, మంగళవాయిద్యాలతో మార్మోగాయి. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ సంప్రదాయాలను కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం నిర్వహించే పల్లకి సేవ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పల్లకి సేవను విజయవంతం చేశారు.

రాబిన్ హుడ్ పండుగ
సాయన్న విగ్రహ భూమి పూజ కార్యక్రమం

లక్ష్మణ్ చందా, అక్టోబర్ 19 (మన మీ వార్త)

లక్ష్మణ్ చందా మండల కేంద్రంలో ప్రజా వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న విగ్రహ భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి లక్ష్మణ్ చందా మండల ముదిరాజ్ నాయకులు సర్పంచ్ కవిత, రాజు ఉప సర్పంచ్ వర్మా రవి, జీపీ సెక్రెటరీ మల్లాపూర్ సర్పంచ్ బిమేష్ ముదిరాజ్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ ,యాటకారి సాయన్న, ముదిరాజ్ రామగిరి, రవీందర్,మాజీ ఎంపిటిసి కూన పోశెట్టి, యువ నాయకులు వినేష్,అశోక్,శ్రీనివాస్, లక్ష్మణ్,ప్రవీణ్, సందీప్,రాకేష్,మచ్చేందర్,సిహెచ్.రాజు,రజనీకాంత్, సురేష్, పాతర్ల హరీష్, ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చిట్యాల గ్రామ ప్రజలందరికీ
విజయదశమి శుభాకాంక్షలు

- చిట్యాల సర్పంచ్ తౌటమ్ లక్ష్మి అత్తయ్య

చిట్యాల అక్టోబర్19 (మీవార్త)

విజయదశమి(దసరా)పర్వదినం జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, సంతోషాలకు, విజయాలకు నాంది పలకాలని చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మీ అత్తయ్య ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని చిట్యాల గ్రామ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ... దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతనోత్సాహాన్ని, సుఖసంతోషాలను, శాంతి సౌభాగ్యాలను నింపాలని ఆమె కోరారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ఈ వారం దక్షిణాదిలో భారీ వర్షాలు

బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ఆవర్తనం, అరేబియా మహా సముద్రంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావం కారణంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. అక్టోబర్ 24 వరకు కేరళ, మహే, లక్షద్వీప్, దక్షిణ కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణలో కూడా అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని తెలిపింది. అలాగే ఆ సమయంలో గంటకు 30-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించింది. కోస్తాంధ్ర, యానాం, రాయలసీమ ప్రాంతాలలో బలమైన ఉపరితల గాలులు వీస్తాయని చెప్పింది. దేశవ్యాప్తంగా ఉన్న వాతావరణ పరిస్థితులను ఐఎండీ సోమవారం అంచనా వేసింది.

దిల్లీ పరిసర రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితులు

వాయువ్య, మధ్య, తూర్పు, ఈశాన్య, ఉత్తర భారతదేశంలో ఈ వారం మొత్తం పొడి, స్థిరమైన వాతావరణం ఉంటుందని ఐఎండీ అంచనా వేసింది. ఇది బహిరంగ పండగ కార్యక్రమాలకు అనువైన పరిస్థితులను అందిస్తుందని అభిప్రాయపడింది. హరియాణా, చండీగఢ్, దిల్లీలో పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని స్పష్టం చేసింది. తద్వారా బహిరంగ వేడుకలు, ఫుడ్ స్టాల్స్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశం లేదని వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో ఎండ కారణంగా పగటిపూట ఉష్ణోగ్రతలు 31°జ నుంచి 34°జ మధ్య ఉంటాయని పేర్కొంది. అయితే సాయంత్రం సమయానికి వాతావరణం చల్లబడుతుందని వివరించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు ఆహ్లాదకరమైన 18°జ-20°జ పరిధికి పడిపోతాయని చెప్పింది. దిల్లీలో వాయు నాణ్యత సూచీ 135గా ఉందని, ఛావ్లా (210), చాందినీ చౌక్ (209), ఆర్కే పురం (207) వంటి రద్దీగా ఉండే ప్రాంతాలు పేలవమైన (ఆరెంజ్) కేటగిరిలోకి పడిపోయాయని వెల్లడించింది.

ఐఎండీ అంచనా ప్రకారం

ఉత్తరాదిన ఉన్న పొడి వాతావరణ పరిస్థితులకు భిన్నంగా దక్షిణాదిలో వర్షాలు దంచికొట్టనున్నాయి. అక్టోబర్ 24 వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కేరళ, దక్షిణ కర్ణాటక ప్రాంతాలలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30-50 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయి.

వాయువ్య, మధ్య భారతదేశం

పంజాబ్, హరియాణా, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్‌తో సహా వాయువ్య, మధ్య భారతదేశంలోని విశాలమైన మైదాన ప్రాంతాలలో వాతావరణం పొడిగా ఉంటుంది. గత 24 గంటల్లో పశ్చిమ మధ్యప్రదేశ్‌లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసినప్పటికీ (గుణలో 12 సెం.మీ. వర్షపాతం నమోదైంది), ఈ వారం మిగిలిన రోజుల్లో పొడి వాతావరణం ఉంటుంది.

తూర్పు, ఈశాన్య భారతదేశం

రాబోయే రోజుల్లో తూర్పు, ఈశాన్య భారత దేశంలోనూ పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయి. బంగాల్, ఒడిశా, బిహార్, అసోంలలో పండుగ వేడుకలకు వాతావరణం అనుకూలంగా ఉంటుంది. అసోం, మేఘాలయ, బంగాల్, సిక్కిం, రాజస్థాన్‌లలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే గణనీయంగా ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఉదయం పూట వేడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని ఐఎండీ అంచనా వేసింది.

పశ్చిమంలోనూ పొడి వాతావరణమే

పశ్చిమ భారతదేశంలో పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, తీర ప్రాంతాల్లో తేమ వాతావరణం ఉంటుంది. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో దేశంలోనే అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత 39.9°జగా నమోదైంది. సౌరాష్ట్ర, కచ్, గుజరాత్ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు, కొంకణ్, గోవా తీర ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి (రత్నగిరిలో 1 సెం.మీ వర్షపాతం నమోదైంది). అయితే, రాబోయే రోజుల్లో పశ్చిమ భారతదేశమంతటా పొడి వాతావరణమే కొనసాగే అవకాశం ఉంది. దక్షిణాదిలో మినహా దేశంలోని అన్ని ప్రాంతాల్లో పొడి వాతావరణ ఉండనుందని ఐఎండీ పేర్కొంది.

1 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అత్యాచార బాధితురాలికి హైకోర్టు అనుమతి

16 ఏళ్ల లైంగిక దాడి బాధితురాలైన మైనర్ బాలికకు 31 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించుకునేందుకు దిల్లీ హైకోర్టు అనుమతి మంజూరు చేసింది. సాధారణంగా మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ ప్రకారం- సాధారణ కేసుల్లో 20 వారాలు, రేప్ బాధితులు వంటి ప్రత్యేక వర్గాలకు 24 వారాల వరకు మాత్రమే గర్భస్రావానికి చట్టపరమైన అనుమతి ఉంటుంది. అయితే మైనర్ బాధితురాలి శారీరక, మానసిక పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని కోర్టు ఈ మినహాయింపు ఇచ్చింది. దీంతో ఆ బాలికకు ఉపశమనం లభించింది. బాలిక కౌమార దశలో ఉన్న సమయంలో ప్రసవం, శిశువు పెంపకం వంటి బాధ్యతలు మోయాలని ఆశించడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. జస్టిస్ మినీ పుష్కర్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. ప్రెగ్నెన్సీ కొనసాగితే తనకు తీవ్రమైన మానసిక వేదన కలుగుతుందని బాధితురాలు, ఆమె తల్లి పేర్కొంటూ అబార్షన్‌కు అనుమతి ఇవ్వాలని కోర్టును ఆదేశించారు. మైనర్ బాలిక అత్యాచారానికి గురైన సందర్భంలో ప్రెగ్నెన్సీని కొనసాగించాలా? వద్దా? అనే అంశాన్ని కేవలం లైంగిక దాడికి గురైన మహిళ హక్కుగా మాత్రమే చూడలేమని హైకోర్టు పేర్కొంది. గర్భాన్ని తొలగించడానికి అనుమతి నిరాకరిస్తే బాధితురాలి గౌరవప్రదమైన జీవనంపై ప్రభావం పడుతుందని, అందువల్లే ఇది మానవ హక్కులకు సంబంధించిన అంశం కూడా అని స్పష్టం చేసింది. ఇంకా బాలికే స్వయంగా కౌమార దశలో ఉన్నప్పుడు ఆమెపై ప్రసవం, పిల్లల పెంపకం బాధ్యతల్ని మోపడం సముచితం కాదని జస్టిస్ మినీ పుష్కర్ణ వ్యాఖ్యానించారు. అందుకే బాధితురాలి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతించారు.

24 వారాల పరకే అబార్షన్‌కు ఛాన్స్!

ఇక్కడ ప్రెగ్నెన్సీ 31 వారాలకు చేరుకున్న నేపథ్యంలో కోర్టు ఈ కేసులో వైద్యపరమైన అంశాల్ని కూడా పరిశీలించింది. మెడికల్ బోర్డ్ రిపోర్ట్ ప్రకారం అబార్షన్ చేసేందుకు ఆ బాలిక శరీరం వైద్యపరంగా ఫిట్‌గానే ఉందని తెలిసింది. ఈ నివేదికను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, బాధితురాలి విజ్ఞప్తిని ఆమోదించింది. సాధారణ పరిస్థితుల్లో గర్భధారణ 20 వారాల వరకు, అత్యాచార బాధితులతో సహా కొన్ని నిర్దిష్ట కేసులకు సంబంధించి 24 వారాల వరకు గర్భ స్రావానికి మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (మీ్యా) చట్టం అనుమతిస్తుంది. అయితే ఈ కేసులో ప్రెగ్నెన్సీ 31 వారాలకు చేరుకోవడంతో మెడికల్ బోర్డు అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ప్రత్యేకంగా అనుమతి ఇచ్చింది. 'బాధితురాలు స్వయంగా కౌమార దశలో ఉన్నప్పుడు, ఆమెపై ప్రసవ భారాన్ని లేదా పెంపకం భారాన్ని మోపడం ఏమాత్రం సమర్థనీయం కాదు. రేప్ బాధితురాలైన మైనర్ గర్భాన్ని తొలగించడం కేవలం చట్టపరమైన హక్కు మాత్రమే కాదు, రాజ్యాంగం అందించిన గౌరవప్రదమైన జీవనానికి సంబం ధించిన మానవ హక్కు.' అని జస్టిస్ మినీ పుష్కర్ణ తెలిపారు.

వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి- పిండాన్ని భద్రపరచాలి!

బాధితురాలి ఇప్పటికే దిల్లీలోని లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చేరినట్లు కోర్టుకు తెలియజేశారు. గర్భధారణను ముగించే ప్రక్రియలో భాగంగా, ఆమె పిండ కణజాలాన్ని భద్రపరచాలని హైకోర్టు ఆదేశించింది. అత్యాచారానికి సంబంధించిన క్రిమినల్ కేసులో అవసరమైన డీఎన్ఏ పరీక్షల కోసం ఈ నమూనాలు ఉపయోగపడతాయని తెలిపింది. ఇక్కడ వైద్య ప్రక్రియకు అయ్యే ఖర్చులు అన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ అబార్షన్ సమయంలో శిశువు సజీవంగా పుట్టే పరిస్థితి ఏర్పడితే గనుక, ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ శిశువుకు సాధ్యమైనంత వైద్య సహాయం అందేలా చూడాలని కోర్టు ఆదేశించింది. అలాంటి పరిస్థితుల్లో బాలిక, ఆమె కుటుంబం అభిప్రాయం మేరకు- చట్టాలకు అనుగుణంగా శిశువును దత్తతకు ఇచ్చే అవకాశం కల్పించాలని పేర్కొంది. ఇక్కడ బాధితురాలి గుర్తింపును పూర్తిగా రహస్యంగా ఉంచాలని స్పష్టం చేసింది. అత్యాచారం కారణంగా గర్భం దాల్చిన బాలిక తరఫున దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రెగ్నెన్సీ కొనసాగించడం వల్ల బాలిక తీవ్ర మానసిక క్షోభకు గురయ్యే ప్రమాదం ఉందని ఆమె, ఆమె తల్లి కోర్టుకు వివరించారు. బాలిక వయస్సు, మెడికల్ బోర్డు రిపోర్ట్, ఆమె మానసిక పరిస్థితి, గౌరవప్రదమైన జీవనం వంటి అంశాల్ని పరిగణనలోకి తీసుకొని గర్భస్రావానికి అనుమతి ఇచ్చింది.

ఫ్లైదుబాయ్ ఘటన: ప్లంబర్ కథనంపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్

తీవ్ర ప్రమాదం నుంచి ఫ్లైదుబాయ్ విమానాన్ని ఓ ప్లంబర్ తన సమయస్ఫూర్తితో కాపాడారంటూ వస్తున్న వార్తలను ఆ విమాన పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ స్పందించారు. ఆ ప్లంబర్ గురించి తనకు కనీస సమాచారం కూడా లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం యూఏఈలో చికిత్స పొందుతూ కోలుకుంటున్న పైలట్ స్మిత్, అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఫ్లైదుబాయ్ విమానంలో ఎమర్జెన్సీ తలెత్తిన సమయంలో, ప్రయాణికుడిగా ఉన్న యానివ్ హయూన్ అనే ప్లంబర్ తన సాహసంతో ప్రమాదాన్ని నివారించినట్లు వార్తలు వచ్చాయి. 'ఎయిర్ క్రాష్ ఇన్వెస్టిగేషన్' అనే టీవీ షోలో చూసిన అంశాలను ఆధారంగా చేసుకుని, కంట్రోల్ స్టిక్స్‌ను వెనక్కి లాగి విమానాన్ని స్థిరపరిచానని హయూన్ గతంలో పేర్కొన్నారు. అనంతరం విధుల్లో లేని మరో పైలట్ సహాయంతో విమానాన్ని సౌదీ అరేబియాలోని తబుక్‌లో సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు ఆయన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు వివరించడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఈ కథనాలపై కెప్టెన్ స్మిత్ మచ్చర్ స్పందిస్తూ, "నిజం చెప్పాలంటే ఆ ప్లంబర్ ఉదంతం గురించి నాకేమీ తెలియదు. విమానంపై ఆకస్మిక దాడి జరిగినప్పుడు, అది కూలిపోకుండా కాపాడేందుకే నేను సర్వశక్తులు ఒడ్డాను. నన్ను నేను రక్షించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించాను" అని వెల్లడించారు. విమానం కెప్టెన్ నియంత్రణలోనే ఉందంటూ ఓ సీనియర్ అధికారి చెప్పిన మాటలు మాత్రమే తనకు గుర్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒక ప్లంబర్ విమానాన్ని ల్యాండ్ చేయగలడా అనే ఊహాగానాలపై తాను స్పందించబోనని ఆయన స్పష్టం చేశారు. దాడి జరిగిన తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు తనకు పూర్తిగా గుర్తులేవని కెప్టెన్ స్మిత్ వివరించారు. తీవ్రమైన దాడి జరుగుతున్నప్పటికీ, ఎంతో శ్రమించి తన సీట్ బెల్ట్ విప్పుకుని కాక్‌పిట్ తలుపులు తెరిచినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు.

దేశంలోనే అతిపెద్ద గ్యాంగ్‌స్టర్‌ను తమ అల్లుడిగా చేసుకున్నారు

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ కారుపై జరిగిన కాల్పుల ఘటనపై ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. దేశంలో నేరాలు, భద్రత విషయంలో కేంద్రం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించారు. నేర కార్యకలాపాలు నిర్వహించడానికి కేంద్రం ఒక గ్యాంగ్‌స్టర్‌కు సౌకర్యాలు కల్పించిందని ఆరోపించారు. బీజేపీ (ఎన్‌డీఏ) సొంతంగా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ శాంతిభద్రతలను కాపాడుకోలేకపోతోందని మండిపడ్డారు. దేశంలోనే అతిపెద్ద గ్యాంగ్‌స్టర్‌ను (లారెన్స్ బిష్ణోయ్) అల్లుడిలా చూసుకుంటూ, దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా నేరాలకు పాల్పడటానికి అతడికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. త్వరలో జరగబోయే పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల గురించి కూడా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. అక్కడ కమలం పార్టీకి ఓటు వేయడమంటే పంజాబ్‌లోకి గ్యాంగ్‌స్టర్ (లారెన్స్ బిష్ణోయ్)ను ఆహ్వానించడమేనని హెచ్చరించారు. ఈ విషయం పంజాబ్ ప్రజలకి తెలుసన్నారు. మరికొద్ది రోజుల్లో బీజేపీకి చెందిన వ్యక్తులు శాంతి భద్రతలపై ఉపన్యాసాలు ఇవ్వడానికి పంజాబ్‌కు వస్తారని ఎద్దేవా చేశారు.

కాల్పులకు పాల్పడినవారిని, వారి వెనుకున్నవారిని వదిలిపెట్టం: సీఎం ఫడణవీస్

నటుడు టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకుని జరిగిన కాల్పుల ఘటనకు బాధ్యులైన వారిని, వారిని వెనుక నుంచి నడిపిన వ్యక్తులను ముంబయి పోలీసులు పట్టుకుంటారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. ఇటువంటి చర్యలను ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. నిందితుల గుర్తింపునకు సంబంధించి పోలీసులకు కీలక ఆధారాలు లభించాయని, త్వరలోనే వారిని అరెస్టు చేస్తారని చెప్పారు. నిందితులు మహారాష్ట్ర వెలుపల నుంచి బహుశా విదేశాల నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. నిందితులను పట్టుకునేందుకు ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకోవడంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థల సాయం కూడా తీసుకుంటామని అన్నారు.

ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు.. శాంతికి తాము సిద్ధమే



యుద్ధాన్ని ముగించేందుకు తాము దౌత్యపరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, రష్యా మాత్రం దాడులతోనే సమాధానమిస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ కోసం వచ్చిన ప్రతి ప్రతిపాదనకు తాము సానుకూలంగా స్పందించామని, కానీ రష్యా హింసామార్గం వీడటం లేదని ఆయన ఆరోపించారు. రష్యా సైన్యం బాలిస్టిక్ క్షిపణులు, వివిధ రకాల డ్రోన్లతో కీవ్‌తో పాటు పలు నగరాలపై విరుచుకుపడిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా తాము ఎదురుదాడికి దిగాల్సి వస్తోందని చెప్పారు. విన్నిట్సియా, కీవ్, మైకోలైవ్, ఖార్కివ్, ఒడెస్సా సహా 11 ప్రాంతాల్లోని ఇంధన మౌలిక సదుపాయాల కేంద్రాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని, వీటిలో పదికి పైగా కేంద్రాలు ధ్వంసమయ్యాయని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. "మేం ఈ యుద్ధాన్ని ఎన్నడూ కోరుకోలేదు. గౌరవప్రదంగా యుద్ధాన్ని ముగించేందుకు మా మిత్ర దేశాలు చేసిన ప్రతి ప్రయత్నాన్ని స్వాగతించాం. కానీ రష్యా మాత్రం పదేపదే బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్ దాడులు, హత్యలతోనే ప్రతిస్పందిస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. యుద్ధాన్ని ఆపేందుకు లేదా ఉద్రిక్తతలను తగ్గించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఏమాత్రం ఆసక్తి లేదని ఆయన విమర్శించారు. గత కొంతకాలంగా అమెరికా తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు పరోక్షంగా ప్రయోజనం చేకూరుస్తున్నాయని జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాస్కోపై ఉన్న ఆంక్షలను వాషింగ్టన్ సడలించడం, రష్యా నుంచి డీజిల్ దిగుమతి చేసుకునేందుకు ఒప్పందం చేసుకోవడం వంటి చర్యలను ఆయన తప్పుబట్టారు. రష్యా దాడులకు సంబంధించిన నిఘా సమాచారాన్ని గతంలో పంచుకున్న భాగస్వామ్య దేశాలు, ఇప్పుడు ఆ విషయంలో మౌనం వహిస్తున్నాయని వాపోయారు. అమెరికా తయారీ 'పేట్రియాట్' గగనతల రక్షణ వ్యవస్థల కొరత కూడా తమ దేశాన్ని రక్షణ పరంగా మరింత బలహీన పరిచిందని ఆయన పేర్కొన్నారు.

సద్దుల బతుకమ్మ వేడుకల్లో సందడిగా మారిన కాట సునీతమ్మ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం

పటాన్ చేరు అక్టోబర్ 19 మీ వార్త ప్రతినిధి

సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని అమీన్‌పూర్‌లోని కాట సునీతమ్మ గారి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో తరలివచ్చిన మహిళలు ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు, కోలాటాలు, మహిళల ఆనందోత్సాహాలతో పార్టీ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. అనంతరం డప్పు చప్పుళ్లు, కోలాటాల నడుమ మహిళలు బతుకమ్మలను ఎత్తుకుని ఊరేగింపుగా చెరువు కట్ట వైపు బయలుదేరారు. ఆటపాటలు, నృత్యాలతో ఉత్సాహంగా సాగిన ఈ ఊరేగింపు పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానంగా మార్చింది. అనంతరం సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేసి, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పారు

విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సోసైటీ చైర్మన్ వల్లె శ్రీనివాస్

ఖానాపురం (మల్లేష్ మీ వార్త ప్రతినిధి) :

తెలంగాణ ప్రజానికానికి ,రైతులకు వరంగల్ జిల్లా ఖానాపురం మండల సోసైటీ చైర్మన్ వల్లె శ్రీనివాస్ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో జరుపుకోవాలని కోరారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సోసైటి ద్వారా రైతుల సంక్షేమం ,అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

భారత్ ఫ్రాన్స్ కాదు.. బంగ్లాదేశ్ అంతకన్నా కాదు

భారత్‌లో పాలన మార్పు కోసం కుట్ర జరుగుతోందన్న ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. బంగ్లాదేశ్, ఫ్రాన్స్‌లో చోటుచేసుకున్న పరిణామాలతో భారత్‌లోని నిరసనలను పోల్చడం సరికాదని స్పష్టం చేసింది. దేశంలో ప్రతిపక్షాలు శాంతియుత నిరసనలనే విశ్వసిస్తాయని, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ వెల్లడించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించడంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని తెలిపారు. మరోవైపు, భారత్‌లోనూ ఫ్రాన్స్, బంగ్లాదేశ్ తరహా పరిణామాలకు కుట్ర జరిగిందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించడంపై ఈ విధంగా స్పందించారు.

ఫ్యూచర్ సిటీకి భద్రతా భరోసా

-మొదటిపేజీ తరువాయి

ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక పోలీసు వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది.

విస్తారమైన ప్రాంతానికి పోలీసు పర్యవేక్షణ

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధి సుమారు 4,337.19 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఈ ప్రాంతంలో పెరుగుతున్న పట్టణీకరణ, నివాస ప్రాంతాలు, పారిశ్రామిక అభివృద్ధి, వాణిజ్య కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేశారు. అందుబాటులో ఉన్న నివేదికల ప్రకారం కమిషనరేట్ పరిధిని మూడు లా అండ్ ఆర్డర్ జోన్లుగా విభజించారు. మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల జోన్ల పరిధిలో మొత్తం 22 శాంతిభద్రతల పోలీస్ స్టేషన్లు, నాలుగు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఈ విస్తృత పరిధిలో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం, నేరాలపై వేగంగా స్పందించడం, ప్రజల భద్రతను పర్యవేక్షించడం కమిషనరేట్ ప్రధాన బాధ్యతలుగా ఉండనున్నాయి. సైబర్ నేరాలు, మహిళల భద్రత వంటి అంశాలకు సంబంధించి ప్రత్యేక విభాగాల సేవలు కూడా ప్రాధాన్యత సంతరించుకోనున్నాయి. కమిషనరేట్ ఏర్పాటుతో పోలీసు పరిపాలనలో సమన్వయం పెరగడంతో పాటు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో భద్రతా అవసరాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది.

2030 నాటికి పెరగనున్న జనాభా అవసరాలకు అనుగుణంగా..

ఫ్యూచర్ సిటీ పరిసర ప్రాంతాలు రాబోయే సంవత్సరాల్లో వేగంగా అభివృద్ధి చెందనున్న నేపథ్యంలో పోలీసు వ్యవస్థపై బాధ్యతలు కూడా పెరగనున్నాయి. అందుబాటులో ఉన్న నివేదిక ప్రకారం, ఈ ప్రాంతంలో 2030 నాటికి జనాభా 25 నుంచి 30 లక్షల వరకు చేరవచ్చని అంచనా. జనాభా పెరుగుదలతో పాటు నివాస సముదాయాలు, కార్యాలయాలు, పరిశ్రమలు, వాణిజ్య కేంద్రాలు విస్తరించే అవకాశముంది.

ఈ పరిస్థితుల్లో నేరాల నియంత్రణ, రహదారి భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, మహిళలు, పిల్లల భద్రత, అత్యవసర పరిస్థితులకు తక్షణ స్పందన వంటి అంశాల్లో పోలీసు యంత్రాంగం కీలక పాత్ర పోషించనుంది. కొత్తగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా నివాసితులు, ఉద్యోగులు, వ్యాపారులు, పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంపొందించవచ్చు.

ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి భద్రత కీలకం

భారత్ ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆధునిక నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. పరిశ్రమలు, సాంకేతిక సంస్థలు, విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలు, వాణిజ్య కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలంటే మౌలిక సదుపాయాలతో పాటు సమర్థవంతమైన భద్రతా వ్యవస్థ కూడా అవసరం. ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రారంభం ప్రాధాన్యత సంతరించుకుంది. నగరం విస్తరించే కొద్దీ పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కావడం, నేరాలపై నిఘా పెరగడం,

ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడం, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో స్పందించడం అవసరమవు తుంది. ప్రత్యేక కమిషనరేట్ ద్వారా ఆయా అంశాలను సమగ్రంగా పర్యవేక్షించేందుకు పరిపాలనా పరమైన వ్యవస్థ ఏర్పడింది.

పోలీస్ కమిషనర్ తరుణ్ జోషికి సీఎం అభినందనలు

కమిషనరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పోలీస్ కమిషనర్ తరుణ్ జోషికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా పోలీసు వ్యవస్థను సమర్థంగా నిర్వహించడం, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం కమిషనరేట్‌కు ముఖ్యమైన బాధ్యతగా నిలవనుంది.

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సందర్శన

పోలీస్ కమిషనరేట్ ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి భారత్ ఫ్యూచర్ సిటీ పరిధిలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూ నివర్సిటీని సందర్శించే కార్యక్రమాన్ని చేపట్టారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దడం, ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా శిక్షణ అందించడం ఈ విశ్వవిద్యాలయం లక్ష్యాల్లో ముఖ్యమైనవి. ప్రస్తుతం ఉద్యోగ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, ప్రాయోగిక నైపుణ్యాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణకు ప్రాధాన్యత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో నైపుణ్య విశ్వవిద్యా లయాల ద్వారా విద్యార్థులకు వృత్తి ఆధారిత శిక్షణ అందిం చడం, పరిశ్రమలతో అనుసంధానం పెంపొందించడం, ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం కీల కంగా మారింది. విశ్వవిద్యాలయానికి సంబంధించిన నిర్మాణ పనులు, అభివృద్ధి ప్రణాళికల పురోగతిని ముఖ్యమంత్రి పరిశీలించే కార్యక్రమం పర్యటనలో భాగంగా ఉంది.

ఎన్ఐయుఎం క్యాంపస్‌కు శంకుస్థాపన

ఫ్యూచర్ సిటీ పర్యటనలో భాగంగా యాచారం మండలం పరిధిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం కూడా చేపట్టేలా పర్యటనను రూపొందించారు. పట్టణ ప్రణాళిక, నగరాల నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలకు సంబంధించి పట్టణ నిర్వహణ సంస్థల పాత్ర ప్రాధాన్యతను సంతరించుకుంటోంది.

ఫ్యూచర్ సిటీ వంటి భారీ పట్టణ అభివృద్ధి ప్రాజెక్టులో ప్రణాళికాబద్ధమైన మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం, పర్యావరణ పరిరక్షణ, భూముల వినియోగం, ప్రజా సేవల నిర్వహణ వంటి అంశాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పట్టణ నిర్వహణకు సంబంధించిన సంస్థల అభివృద్ధి కూడా ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలుస్తోంది.

గ్లోబల్ సమిట్ ఏర్పాట్లపై దృష్టి

డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ ఏర్పాట్లపై కూడా ముఖ్యమంత్రి పర్యటనలో దృష్టి సారించారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పారిశ్రామిక సంస్థలు, వ్యాపార ప్రతినిధులను తెలంగాణకు ఆకర్షించడం, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిచయం చేయడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశాల్లో ఉన్నాయి. ఈ సదస్సుకు సంబంధించి వేదికల సిద్ధత, రవాణా, భద్రత, వివిధ శాఖల మధ్య సమన్వయం, పెట్టుబడిదారులకు అవసరమైన సౌకర్యాలు వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. పెట్టుబడుల ప్రతిపాదనలను కార్యరూపంలోకి తీసుకురావడం, కొత్త పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం, యువతకు ఉపాధి అవకాశాలను పెంచడం వంటి అంశాలకు సదస్సు వేదికగా నిలవనుంది.

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులపై సమీక్ష

ముఖ్యమంత్రి పర్యటనలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించడం కూడా కార్యాచరణలో భాగంగా ఉంది. రహ దారులు, రవాణా సదుపాయాలు, పారిశ్రామిక మౌలిక వసతు లు, విద్యాసంస్థలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు సమన్వ యంతో ముందుకు సాగడం అవసరం. ప్రణాళికాబద్ధమైన నగర నిర్మాణంలో భద్రత, ఉపాధి, విద్య, పెట్టుబడులు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు పరస్పరం అనుసంధానమై ఉంటాయి. ఈ అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయడం ద్వారా ఫ్యూచర్ సిటీని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది. మొత్తంగా, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రారంభోత్సవం తెలంగాణలో పట్టణ భద్రతా వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యత కలిగిన పరిణామంగా నిలిచింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఎన్ఐయుఎం క్యాంపస్, గ్లోబల్ సమిట్ ఏర్పాట్లు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి దృష్టి సారించడం ద్వారా భద్రత, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం స్పష్టమవుతోంది.

ఎండ వెలుతురు, పౌష్టికాహారం ఆటపాటలే పిల్లల ఎముకలకు బలం

పిల్లల్లో ఎముకలు దృఢంగా ఎదగాలంటే తగినంత సూర్యరశ్మి, పౌష్టికాహారం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం ఎంతో అవసరం. నేటి డిజిటల్ యుగంలో పిల్లలు మొబైల్ ఫోన్లు, ట్యాబ్లెట్లు, టీవీలతో ఎక్కువ సమయం గడుపుతూ ఆరుబయట ఆటలకు దూరమవుతున్నారని, దీనివల్ల వారి శారీరక ఎదుగుదలపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రపంచ బాలల ఎముకల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాధాన్యాన్ని కిమ్స్ హాస్పిటల్స్? కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డా.రోషన్ కుమార్ జైస్వాల్ వివరించారు.

ఎముకల బలానికి విటమిన్-డి కీలకం

పిల్లల ఎముకలు, దంతాలు దృఢంగా ఉండటానికి విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుంది. శరీరం ఆహారం నుంచి కాల్షియంను గ్రహించడానికి ఇది సహాయపడుతుంది. విటమిన్-డి లోపం తీవ్రమైతే ఎముకలు బలహీనపడటం, మృదువుగా మారటం, ఎదుగుదలలో సమస్యలు తలెత్తడం వంటి పరిణామాలు చోటుచేసుకోవచ్చు. చిన్నారుల్లో రికెట్స్ అనే వ్యాధి వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. ఎముకలు, కీళ్ల నొప్పులు, కండరాల బలహీనత, ఎదుగుదల మందగించడం, శారీరక కార్యకలాపాల్లో త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. అయితే ఇవి ఇతర సమస్యల వల్ల కూడా రావచ్చని, వైద్యపరీక్షల ద్వారా అసలు కారణాన్ని గుర్తించాలని సూచించారు.

ఎండలో కొంతసేపు.. మైదానంలో మరికొంతసేపు

సూర్యరశ్మి తగిలినప్పుడు చర్మంలో సహజంగా విటమిన్-డి తయారవుతుంది. అయితే చర్మం రంగు, కాలం, సూర్యరశ్మి తీవ్రత, దుస్తులు తదితర అంశాల ఆధారంగా ఇది మారుతుంది. అందువల్ల పిల్లలకు ఎంతసేపు ఎండ తగలాలనే విషయంలో ఒకే సమయ పరిమితిని అందరికీ వర్తింపజేయలేము. ఎండలో చర్మం కాలిపోయేంతసేపు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

"పిల్లలను ప్రతిరోజూ కొంతసేపు ఆరుబయట ఆడుకునేలా ప్రోత్సహించాలి. పరుగు పందాలు, సైక్లింగ్, బంతి ఆటలు, వయసుకు తగిన క్రీడల్లో పాల్గొనడం వల్ల ఎముకలు, కండరాలు బలపడటంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుంది. ఆటలు పిల్లల్లో చురుకుదనాన్నిపెంచి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడతాయి" – డా.రోషన్ కుమార్ జైస్వాల్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్, కిమ్స్

ఆహారంలోనూ పోషకాలు ఉండాలి

ఎముకల ఆరోగ్యానికి సూర్యరశ్మితో పాటు సమతుల ఆహారం కూడా అవసరం. పాలు, పెరుగు, జున్ను వంటి కాల్షియం అధికంగా ఉండే పదార్థాలను పిల్లలకు అందించాలి. గుడ్లు, కొవ్వు అధికంగా ఉండే చేపల్లో విటమిన్-డి లభిస్తుంది. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గింజలు కూడా పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడతాయి. విటమిన్-డి, కాల్షియం అదనంగా కలిపిన పాలు, ఇతర ఆహార పదార్థాలు కూడా తీసుకోవచ్చు. శాకాహారం మాత్రమే తీసుకునే పిల్లల్లో విటమిన్-డి, కాల్షియం తగిన మోతాదులో అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలి. వైద్యుల సలహా లేకుండా విటమిన్-డి మందులు లేదా సప్లిమెంట్లను అధిక మోతాదులో ఇవ్వకూడదు.

లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

పిల్లల్లో ఎముకలు లేదా కీళ్ల నొప్పులు ఎక్కువకాలం కొనసాగడం, కండరాల బలహీనత, తరచూ అలసిపోవడం, ఎదుగుదలలో ఆలస్యం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి. అవసరాన్ని బట్టి వైద్యులు పరీక్షలు నిర్వహించి, విటమిన్-డి లోపం ఉందో లేదో నిర్ధారిస్తారు. ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా సమస్యలు తీవ్రం కాకుండా నివారించవచ్చు.

తల్లిదండ్రులదే కీలక బాధ్యత

పిల్లలకు చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు నేర్పించాలి. మొబైల్ ఫోన్లు, టీవీల ముందు గడిపే అనవసర సమయాన్ని తగ్గించి, ఆరుబయట ఆటలకు ప్రాధాన్యమివ్వాలి. పౌష్టికాహారం, తగిన నిద్ర, క్రమబద్ధమైన శారీరక శ్రమకు ప్రోత్సాహం అందించాలి. బాల్యంలోనే ఎముకలు దృఢంగా ఎదిగితే భవిష్యత్తులో మెరుగైన ఎముకలు, కండరాల ఆరోగ్యానికి పునాది పడుతుంది. "మంచి ఆహారం.. సంతోషంగా ఆటలు.. దృఢమైన ఎముకలు" అనే సందేశంతో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్..
పొదుపు బాటలో ప్రభుత్వం!

-మొదటిపేజీ తరువాయి

అత్యవసరమైతే తప్ప ఎయిర్ కండిషనర్లను (ఏసీ) వినియోగించవద్దని, వాటిని కూడా 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్దే నిర్వహించాలని స్పష్టం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరాయంగా సరఫరా అందిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్ కోతలు విధించడం లేదని, పారిశ్రామిక యాజమాన్యాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అన్ని థర్మల్ పవర్ స్టేషన్లలో విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే తాగునీరు, విద్యుత్ కొరతను నివారించేందుకు క్షేత్రస్థాయిలో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంజయ్ జాజు సూచించారు. ఈ అంశంపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం, కేబినెట్ సబ్-కమిటీ భేటీ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

నీటి కష్టాలు.. అక్రమ మోటార్లపై ఉక్కుపాదం

స్థానిక నీటి వనరుల నుంచి వ్యవసాయానికి అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడేస్తుండటంతో, విద్యుత్ లోడ్ పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని ఇంధన శాఖ అధికారులు సమావేశంలో వివరించారు. మంజీరా, సింగూరు రిజర్వాయర్ల నుంచి నీటి లభ్యత లేకపోవడంతో, అక్కడి నుంచి అందాల్సిన 110 మిలియన్ గ్యాలన్ల నీటిని మిషన్ భగీరథ (60 వీ+ణ), కృష్ణా నది వంటి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో తాగునీటి అవసరాలకు తప్ప నిర్మాణాలకు, ఇతర పనులకు కొత్త బోర్ల తవ్వకానికి అనుమతులు మంజూరు చేయవద్దని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ నల్లా కనెక్షన్లకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడ్పతున్న వారిపై 'హైడ్రా' సహకారంతో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 1 నుంచి నిర్మాణాలకు గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని (ఎస్‌టీపీ వాటర్) సరఫరా చేయనున్నట్లు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గుతున్నాయని, తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేస్తున్నామని మరో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తెలిపారు.

ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ సబ్‌కమిటీ

-మొదటిపేజీ తరువాయి

పేర్కొంది. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ కన్వీనర్‌గా ఉంటారని వివరించింది.

ఇవీ కేబినెట్ సబ్‌కమిటీ విధులు

ఇటీవల మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ మేరకు మంత్రివర్గ ఉపసంఘం ఎల్‌నినో పరిస్థితులు సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు, సూచనలు ఇస్తుందని ఉత్తర్వుల్లో సర్కార్ పేర్కొంది. రానున్న రోజుల్లో సాగు, తాగునీరు, విద్యుత్, పశుగ్రాసం కొరత, రిజర్వాయర్లు, నిధుల నిర్వహణ కీలకం కానున్న తరుణంలో ఆయా శాఖల మంత్రులతో కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ప్రజలు చేయాల్సిన పనులు, కేంద్ర సహకారం వంటి అంశాలపై క్యాబినెట్ సబ్ కమిటీ చర్చిస్తుందని వివరించింది.

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కార్యాచరణ

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తలెత్తిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనలో నిమగ్నమైంది. వర్షాభావం కారణంగా సుమారు 11.18 లక్షల ఎకరాల్లోని పంటలు చేతికందే అవకాశం లేదనే అంచనాల నేపథ్యంలో? వివిధ శాఖల పరిధిలోని పరిస్థితుల నివేదికలను సేకరించి, ప్రత్యామ్నాయ చర్యలను అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది.

రూ.20వేల కోట్ల స్పెషల్ ప్యాకేజీ కోసం విజ్ఞప్తి

ఇటీవల జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలోనూ వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో సాధారణం కన్నా 17 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లుగా అధికారులు అంచనా వేశారు. సుమారు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నట్లు కూడా సర్కారు అంచనా వేస్తోంది. కరవు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయాన్ని అందించాలని ఇప్పటికే శాసనసభలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రూ.20 వేల కోట్ల స్పెషల్ ప్యాకేజీని కేటాయించాలని కూడా కోరింది. ఎల్?నినోను ఎదుర్కొనేందుకు ఇప్పటికే అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. తాజాగా కేబినెట్ నిర్ణయం మేరకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు చేసేందుకు డిప్యూటీ సీఎం భట్టి నేతృత్వంలో సబ్?కమిటీని ఏర్పాటు చేసింది.

భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంతోపాటు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. 34 నెలల్లో 12,40,366 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసినట్లు వివరించారు. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 5,68,858 పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీ – సర్వేతో పరిష్కారమని పేర్కొన్నారు. సాగుదారులను గుర్తించి చట్టబద్ధమైన భూ హక్కుల కల్పన చేస్తున్నామని అన్నారు. నారాయణ పురంలో 906 మంది రైతులకు 1,600 ఎకరాలకు పైగా భూహక్కులు కల్పించామని సోదాహరణంగా వివరించారు. సూర్యాపేట జిల్లాలోని 15 గ్రామాల్లో 2,400 మంది రైతులకు 3,450 ఎకరాలకు పట్టాలు అందించామని తెలిపారు. పాస్ పుస్తకాలతో రైతులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా సహా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో రీ-సర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. భూ హక్కుల కోసం ఎదురుచూస్తున్న రైతులకు న్యాయం చేయాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు

-మొదటిపేజీ తరువాయి

ఈ అంశంపై ఇప్పటికే 'వెలుగు' దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు తెలిపింది. అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణతో తాజాగా ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు జారీ చేసింది. తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఈ అంశానికి సంబంధించి చేసిన పోస్టులను వెంటనే బేషరతుగా తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేసింది. నోటీసులకు స్పందించకపోతే పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ లీగల్ సెల్ హెచ్చరించింది.

బిజినెస్

జియో ఐపీవోకు చరిత్రలోనే రికార్డు స్థాయి స్పందన..
యాంకర్ బుక్‌లో రూ.2.5 లక్షల కోట్ల బిడ్లు!

భారత స్టాక్ మార్కెట్ చరిత్రలోనే సరికొత్త రికార్డు! రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ (జేపీఎల్) పబ్లిక్ ఇష్యూకు అంతర్జాతీయ, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన లభించింది. ఐపీఓకు ముందు నిర్వహించిన యాంకర్ బుక్‌లో సుమారు రూ.2.5 లక్షల కోట్ల విలువైన బిడ్లు వచ్చినట్లు పలు నివేదికలు వెల్లడించాయి. భారత క్యాపిటల్ మార్కెట్ చరిత్రలో ఒక ఐపీవో యాంకర్ బుక్‌కు ఈ స్థాయిలో డిమాండ్ రావడం ఇదే తొలిసారని సంబంధిత వర్గాలు తెలిపాయి. మొత్తం రూ.30,213 కోట్ల సమీకరణ లక్ష్యంలో భాగంగా యాంకర్ బుక్ ద్వారా రూ.8,110 కోట్ల విలువైన షేర్లను కేటాయించేందుకు ఉంచగా.. వాటి కోసం వచ్చిన బిడ్లు అందుబాటులో ఉన్న మొత్తానికి 30 రెట్లకుపైగా ఉన్నట్లు సమాచారం. ఈ స్పందన జియో వ్యాపార వృద్ధిపై సంస్థాగత పెట్టుబడిదారులకు ఉన్న అంచనాలను ప్రతిబింబిస్తోందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. జియో యాంకర్ బుక్‌లో ప్రపంచంలోని ప్రముఖ పెట్టుబడి సంస్థలు పాల్గొన్నట్లు సమాచారం. బ్లాక్‌రాక్, క్యాపిటల్ గ్రూప్, ఫిడెలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్, టీ. రో ప్రైస్, ష్రోడర్స్, జేపీ మోర్గాన్ అసెట్ మేనేజ్‌మెంట్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఇన్వెస్కో, జానస్ హెండర్సన్ వంటి సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సావరిన్ వెల్త్ ఫండ్లలో సింగపూర్‌కు చెందిన జీఐసీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (ఏడీఐఏ), ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (క్యూఐఏ), నార్వేకు చెందిన నార్జెస్ బ్యాంక్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కూడా ఆసక్తి చూపినట్లు సమాచారం. విదేశీ లాంగ్-ఓన్లీ ఫండ్లు, సావరిన్ వెల్త్ ఫండ్లు, పెన్షన్ ఫండ్ల నుంచి వచ్చిన బిడ్లే మొత్తం డిమాండ్‌లో అధిక భాగాన్ని ఆక్రమించినట

దేశీయ మ్యూచువల్ ఫండ్ల పోటీ

భారత్‌లోని టాప్-10 మ్యూచువల్ ఫండ్లలో దాదాపు అన్నీ జియో యాంకర్ బుక్‌లో పాల్గొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్, ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ మ్యూచువల్ ఫండ్, నిప్పాన్ ఇండియా మ్యూచువల్ ఫండ్, కోటక్ మ్యూచువల్ ఫండ్ వంటి సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్లు సమాచారం. బీమా, పెన్షన్ రంగాల నుంచి ఎల్ఐసీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ లైఫ్, ఎస్‌బీఐ పెన్షన్ ఫండ్స్, హెచ్‌డీఎఫ్‌సీ పెన్షన్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ సంస్థలు కూడా పాల్గొన్నట్లు నివేదికలు వెల్లడించాయి.

యాంకర్ బుక్‌లో భారీ డిమాండ్ నేపథ్యంలో జియో యాజమాన్యం, ఐపీవో నిర్వహిస్తున్న బ్యాంకర్లపై షేర్ల కేటాయింపుల విషయంలో ఒత్తిడి పెరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పెద్ద విదేశీ లాంగ్-ఓన్లీ ఫండ్లు, సావరిన్ వెల్త్ ఫండ్లు, దేశీయ మ్యూచువల్ ఫండ్లలో కొన్ని ఒక్కొక్కటి 750 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు బిడ్లు దాఖలు చేసినట్లు సమాచారం. ప్రముఖ సంస్థలకు ఒక్కొక్కటికి సుమారు రూ.400 కోట్ల నుంచి రూ.450 కోట్ల విలువైన షేర్లు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపినట్లు నివేదిక పేర్కొంది. మరోవైపు, చిన్న మొత్తాల్లో పాల్గొనే అనేక ఫండ్లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్ల విలువైన షేర్లు కేటాయించే అవకాశం ఉందని సమాచారం. యాంకర్ బుక్‌కు సంబంధించిన అధికారిక వివరాలను తర్వాత వెల్లడించనున్నట్లు నివేదికలు పేర్కొన్నాయి.

అక్టోబర్ 21న ప్రారంభం కానున్న ఐపీవో

జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవో అక్టోబర్ 21న ప్రారంభం కానుంది. అక్టోబర్ 23న ముగుస్తుంది. మొత్తం రూ.30,213 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1,065 నుంచి రూ.1,119గా నిర్ణయించారు. జియోకు ఉన్న భారీ వినియోగదారుల సంఖ్య, టెలికాం రంగంలో ఆధిపత్యం, 4జీ నుంచి 5జీ సేవలకు మార్పు, బ్రాడ్‌బ్యాండ్, ఎంటర్‌ప్రైజ్, ఏఐ, డిజిటల్ సేవల్లో వృద్ధి అవకాశాలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్న అంశాలుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు.

బేసిక్ పేనా.. అలవెన్సులా..
ఏది పెరిగితే ఆర్థిక భద్రత ఎక్కువ..?

ఎనిమిదో వేతన సంఘం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల పెంపు అంశంపై చర్చకు తెరతీసింది. సవరించిన వేతన స్కేళ్లు అలవెన్సుల పై స్పష్టత కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. 2025 నవంబర్‌లో ఏర్పాటు చేసిన ఈ ఎనిమిదో వేతన కమిషన్‌కు.. వేతన సవరణలకు సంబంధించిన సిఫార్సులను సమర్పించడానికి 18 నెలల గడువు ఇచ్చారు. ఈ కమిషన్ ద్రవ్యోల్బణం, ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగుల ఆర్థిక అవసరాలు వంటి అంశాలను పరిశీలించి, ఉద్యోగులు పెన్షనర్ల వేతన సవరణ స్కేలును కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాల్సి ఉంది. విస్తృతంగా జరిగిన సంప్రదింపుల మధ్య ఉద్యోగుల ప్రతినిధి సంఘాలు మెరుగైన వేతనం, ఎక్కువ అలవెన్సులు, అధిక ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కోసం డిమాండ్లు లేవనెత్తాయి. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ అనేది కొత్త వేతన సంఘం కింద సవరించిన మూల వేతనాలను లెక్కించడానికి ఉపయోగించే ఒక సాధనం.

ఉదాహరణకు 2.0 ఫ్యాక్టర్ రూ.18,000 మూల వేతనాన్ని రూ.36,000కు పెంచుతుంది. 8వ వేతన సంఘం ముందు ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్లపై డిమాండ్లు 3.2 నుంచి 4 వరకు, కొన్ని సందర్భాల్లో అంతకంటే ఎక్కువగా ఉన్నాయి.

హై ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ అంటే..

ఒక ఉద్యోగి ప్రస్తుతం రూ.18,000 బేసిక్ పే పొందుతున్నారని అనుకుందాం. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 3 గా తీసుకుందాం. అప్పుడు సవరించిన బేసిక్ పే రూ.18,000 ఐ3 = రూ.54,000. అంటే బేసిక్ పేలో పెరుగుదల రూ.36,000 అవుతుంది.

అదేవిధంగా బేసిక్ పే రూ.44,500 సందర్భంలో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 3 అనుకుంటే సవరించిన బేసిక్ పే రూ.44,500ఐ3 = రూ.1,33,500. అంటే బేసిక్ పేలో పెరుగుదల: రూ.1,33,500 - రూ.44,500 = రూ.89,000 అన్నమాట.

ఈ విషయం తెలియని ఉద్యోగి దృష్టిలో ప్రాథమిక వేతనం అనేది ఒక భాగం మాత్రమే. కానీ ఈ బేసిక్ పేతోపాటు కరువు భత్యం ఇంటి అద్దె భత్యం రవాణా భత్యం వంటి ఇతర అంశాలు కూడా ఉంటాయి. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కేవలం ప్రాథమిక వేతనానికి మాత్రమే వర్తిస్తుంది. అయితే ఇది మొత్తం వేతనంలో దాదాపు సగం వాటాను కలిగి ఉంటుంది. ఇక అధిక బేసిక్ పే కావాలా.. ఎక్కువ అలవెన్సులు కావాలా..? అనే విషయానికి వస్తే.. 8వ వేతన సంఘం సిఫార్సుల మేరకు.. చాలామంది ఉద్యోగులు అధిక అలవెన్సులు కోరుతున్నారు. ఎక్కువ అలవెన్సులు ఉండటంవల్ల ఇంధన ధరల పెరుగుదల, ఇంటి అద్దె వంటి రోజువారీ ఖర్చులను నిర్వహించడం ఉద్యోగులకు సులభతరం అవుతుంది. పాత పన్ను విధానాన్ని అనుసరించే ఉద్యోగులకు ఈ భత్యాలు పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించడం ద్వారా పన్ను భారాన్ని తగ్గించుకోవడానికి సాయపడతాయి.

దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని కోరుకునే ఉద్యోగులు అధిక బేసిక్ పే వల్ల కలిగే ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలి. దీనికి ప్రధాన కారణం.. పెన్షన్ అనేది బేసిక్ పే తో ముడిపడి ఉండటమే. కాబట్టి అధిక బేసిక్ పే పదవీ విరమణ తర్వాత మెరుగైన ఆర్థిక భద్రతను కల్పిస్తుంది. పీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు కూడా ప్రాథమిక వేతనం ఆధారంగానే లెక్కించబడతాయి. ప్రాథమిక వేతనం ఎక్కువగా ఉంటే ఈ పథకాలలో జమయ్యే మొత్తం కూడా పెరుగుతుంది. అది దీర్ఘకాలిక భద్రతను చేకూరుస్తుంది.

ఉదాహరణకు

రూ.18,000 బేసిక్ పేపై 12% చొప్పున పీఎఫ్‌కు జమచేస్తూ ఏటా 5% వేతన పెంపును పరిగణనలోకి తీసుకుంటే 30 ఏళ్ల తర్వాత ఒక ఉద్యోగి వద్ద రూ.82.6 లక్షల నిధి సమకూరుతుంది. ఒకవేళ బేసిక్ పే రూ.25,000 అయితే 8.25% (ప్రస్తుత) రాబడి రేటుతో 30 ఏళ్ల తర్వాత ఆ ఉద్యోగి వద్ద రూ.1.21 కోట్ల నిధి సమకూరుతుంది. అంటే అధిక అలవెన్సులు తక్షణ ఆర్థిక ఉపశమనాన్ని కలిగిస్తాయి. అధిక బేసిక్ పే దీర్ఘకాలిక పదవీ విరమణ ప్రయోజనాలను మెరుగుపరుస్తుంది. కాబట్టి ఉద్యోగులు తమ వేతన నిర్మాణంలోని ఈ అంశాలను, పన్ను ప్రభావాలను, పెన్షన్ నిబంధనలను పోల్చి చూసుకోవడం ద్వారా ఏది తమకు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో అంచనా వేసుకోవచ్చు.

భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..
ఇన్వెస్టర్స్ సంపద రూ.4 లక్షల కోట్లు ఆవిరి..!

లదేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ (సోమవారం) భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. గత వారం స్టాక్ మార్కెట్ ర్యాలీ పెట్టుబడిదారుల కు కొంత ఉత్సాహాన్ని ఇచ్చినప్పటికీ.. ఆ సంతోషం ఎక్కువ కాలం నిలువలేదు. సోమవారం బ్యాంకింగ్ స్టాక్‌ల లో భారీ పతనం కనిపిస్తోంది. పెరుగుతున్న ముడి చమురు ధరలు పెట్టుబడిదారుల సెంటిమెంట్‌పై ప్రభావం చూపాయి. దాంతో దలాల్ స్ట్రీట్‌లో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. నేటి ట్రేడింగ్‌లో మధ్యాహ్నం 2:30 గంటల సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 1,000 పాయింట్లు పడిపోగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 295 పాయింట్లు క్షీణించింది. ఈ రెండు ప్రధాన సూచీల్లో తమ గత రెండు సెషన్ల లాభాల పరంపరకు బ్రేక్ పడింది. అయితే ఈ నష్టాలు లార్జ్-క్యాప్ స్టాక్‌లకే పరిమితం కాలేదు. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీలు కూడా నష్టాలు మూటగట్టుకున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ శుక్రవారం ముగింపు నాటి రూ.4,72,62,167 కోట్ల నుంచి సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయానికి రూ.4,68,17,995 కోట్లకు పడిపోయింది. దాంతో పెట్టుబడిదారులు సుమారు రూ.4 లక్షల కోట్లు నష్టపోయారు. ఈ భారీ అమ్మకాలకు అనేక కారణాలున్నాయి. ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల సూచీల నష్టాలు, విదేశీ పెట్టుబడిదారుల నిరంతర నిధుల తరలింపు, పెరిగిన ముడి చమురు ధరలు పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేశాయి. దాంతో అమ్మకాల ఒత్తిడి పెరిగి సూచీలు నష్టపోయాయి.

రంజీల్లో పరుగుల సునామీ..
400 కొట్టి చరిత్ర సృష్టించిన సుతార్

భారత ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఓ అరుదైన ఘనత నమోదైంది. మిజోరం బ్యాటర్ చిన్మయ్ సుతార్ క్వాడ్రపుల్ సెంచరీ (400 పరుగులు) సాధించి చరిత్ర సృష్టించాడు. సోమవారం నాగాలాండ్‌తో జరిగిన రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్ మ్యాచ్‌లో ఈ యువ ఆటగాడు అజేయంగా 400 పరుగులు చేసి ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 400 పరుగుల మైలురాయిని అందుకున్న రెండో భారత బ్యాటర్‌గా చిన్మయ్ నిలిచాడు.

సోవిమాలోని నాగాలాండ్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో చిన్మయ్ సుతార్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తన కెరీర్‌లో కేవలం రెండో ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడుతున్న అతను, ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో రంజీ ట్రోఫీ చరిత్రలోనే రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేశాడు. గతంలో పృథ్వీ షా చేసిన 379 పరుగుల రికార్డును సుతార్ అధిగమించాడు. ఈ జాబితాలో 1948-49 సీజన్‌లో మహారాష్ట్ర తరఫున నింబాల్కర్ చేసిన 443ల పరుగుల స్కోరు మాత్రమే చిన్మయ్ కంటే ముందుంది.

టీ విరామ సమయానికి 392 పరుగులతో క్రీజులో ఉన్న సుతార్, ఆ తర్వాత 155వ ఓవర్‌లో 400 పరుగుల మార్కును అందుకున్నాడు. మొత్తం 517 బంతులు ఎదుర్కొని 46 ఫోర్లు, 7 సిక్సర్లతో ఈ భారీ స్కోరు సాధించాడు. సుతార్ 400 పరుగులు పూర్తి చేయగానే మిజోరం 581/9 పరుగుల వద్ద తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.

ఈ మ్యాచ్‌లో ఓ దశలో మిజోరం 391 పరుగులకే 9 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో పదో నంబర్ బ్యాటర్ లాల్రెమ్పుయియా చక్చువాక్‌తో కలిసి చిన్మయ్ సుతార్ అద్భుత పోరాటం చేశాడు. వీరిద్దరూ ఆఖరి వికెట్‌కు అజేయంగా 190 పరుగులు జోడించి జట్టును పటిష్ఠ స్థితికి చేర్చారు. రంజీ చరిత్రలో పదో వికెట్‌కు ఇది మూడో అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం. ఈ ఇన్నింగ్స్‌తో బ్రియన్ లారా (501 నాటౌట్), హనీఫ్ మహ్మద్ (499) డాన్ బ్రాడ్‌మన్ (452) వంటి దిగ్గజాల సరసన చిన్మయ్ సుతార్ చేరాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 400కు పైగా పరుగులు చేసిన పదో బ్యాటర్‌గా అతను నిలిచాడు. ముంబైకి చెందిన సుతార్, గతంలో ముంబై తరఫున విజయ్ హజారే ట్రోఫీలో ప్రాతినిధ్యం వహించాడు. ఈ సీజన్‌లో మిజోరం తరఫున ఆడేందుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ (వీజూ) నుంచి నిరభ్యంతర పత్రం (చీజ) పొందాడు. తన తొలి మ్యాచ్‌లోనే 35, 99 (రనౌట్) పరుగులతో సత్తా చాటాడు.

తెలంగాణ రన్నరప్

హైదరాబాద్, ఆట ప్రతినిధి : బ్యాండీ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన 8వ జాతీయ బ్యాండీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్టు రన్నరప్ సాధించింది. సాకర్, ఐస్ స్కేటింగ్ విభాగాల్లో నిర్వహించే పలు పోటీలో తెలంగాణ యువ జట్టు 3 స్వర్ణాలు, ఒక రజతం సాధించి 18 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. 19 పాయింట్లతో హర్యానా (3 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యం) అగ్రస్థానాన్ని దక్కించుకుంది.

స్పోర్ట్స్

బీసీసీఐ కీలక నిర్ణయం..
పురుషుల జట్టు చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పురుషుల జట్టు సెలక్షన్ కమిటీలో కీలక మార్పులు చేసింది. చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజాను నియమించగా, మాజీ క్రికెటర్ రమేశ్ పొవార్‌కు కమిటీలో చోటు కల్పించింది. అజిత్ అగార్కర్ ఈ పదవి నుంచి తప్పుకొన్న నేపథ్యంలో సెలక్షన్ కమిటీ కొత్త కూర్పును బీసీసీఐ ప్రకటించింది. బీసీసీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం.. క్రికెట్ అడ్వైజరీ కమిటీ (సీఏసీ) రమేశ్ పొవార్ నియామకాన్ని ఏకగ్రీవంగా సిఫారసు చేసింది. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపేలతో కూడిన సీఏసీ.. దరఖాస్తులను పరిశీలించి, బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. టెస్టు మ్యాచ్‌ల్లో ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ఆధారంగా సీనియారిటీని పరిగణనలోకి తీసుకుని ప్రజ్ఞాన్ ఓజా సెలక్షన్ కమిటీకి అధ్యక్షత వహించనున్నాడు. ఐదుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీలో శివ్ సుందర్ దాస్, ఆర్పీ సింగ్, అజయ్ రాత్రాతో పాటు రమేశ్ పొవార్ సభ్యులుగా కొనసాగనున్నారు. రమేశ్ పొవార్ భారత జట్టు తరఫున రెండు టెస్టులు, 31 వన్డేలు ఆడాడు. ఆటగాడిగా కెరీర్ ముగిసిన తర్వాత కోచ్‌గా సేవలందించాడు. భారత మహిళల జట్టుకు ప్రధాన కోచ్‌గా పనిచేయడంతో పాటు ముంబై, గుజరాత్ జట్లకు కోచింగ్ బాధ్యతలు నిర్వహించాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బౌలింగ్ కోచ్‌గానూ పనిచేశాడు. పొవార్ కోచ్‌గా ఉన్న సమయంలో భారత మహిళల జట్టు ఆసియా కప్ టైటిల్ గెలుచుకోవడంతో పాటు కామన్వెల్త్ క్రీడల్లో రజత పతకం సాధించింది. మరోవైపు, చీఫ్ సెలెక్టర్‌గా పనిచేసిన అజిత్ అగార్కర్ సేవలను బీసీసీఐ ప్రశంసించింది. 2023 జులైలో బాధ్యతలు చేపట్టిన అగార్కర్ పదవీకాలంలో భారత జట్టు మూడు ఐసీసీ ట్రోఫీలు, రెండు ఆసియా కప్ టైటిళ్లు గెలిచిందని తెలిపింది. ఆసియా క్రీడల్లో వరుసగా రెండు స్వర్ణ పతకాలు సాధించిన విజయాల్లోనూ ఆయన పదవీకాలం కీలకంగా నిలిచింది.

పురుషుల జట్టు సెలక్షన్ కమిటీ సభ్యులు:

ప్రజ్ఞాన్ ఓజా - చైర్‌పర్సన్

శివ్ సుందర్ దాస్ - సభ్యుడు

ఆర్పీ సింగ్ - సభ్యుడు

అజయ్ రాత్రా - సభ్యుడు

రమేశ్ పొవార్ - సభ్యుడు

మాలా వచ్చా చూడు.. చాలా తెచ్చా పాలు..!

అగ్ర కథానాయకుడు వెంకటేశ్ హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'ఆదర్శకుటుంబం --ూఖ 47'.. అనే ప్రకటన వచ్చిన నాటినుంచీ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మొదలయ్యాయి. అత్యంత వినోదాత్మకంగా, కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలతో కూడిన కథాంశంతో త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ(చినబాబు) నిర్మిస్తున్నారు. మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా సోమవారం ఈ సినిమా నుంచి రెండో పాటను మేకర్స్ విడుదల చేశారు. 'మాలా వచ్చా చూడు.. చాలా తెచ్చా పాలు.. నలగాలీ పూలూ ఒళ్లు.. అరవాలీ మంచం కోళ్లు' అంటూ సాగే ఈ రొమాంటిక్ మాస్ గీతాన్ని వెంకటేశ్, నివేదా పేతురాజ్‌లపై చిత్రీకరించారు. ఈ పాటలో వెంకీ, నివేదాల స్క్రీన్ ప్రెజన్స్, కెమిస్ట్రీ, ఉత్సహభరితమైన వారి అభినయం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రామజోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటను తమన్ స్వరపరచగా, ధనుంజయ్ సీపాన, రణినారెడ్డి ఆలపించారు. భాను మాస్టర్ నృత్య రీతుల్ని సమకూర్చారు. త్వరలోనే ట్రైలర్ విడుదల కానున్నది. శ్రీనిధిశెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రవి కె.చంద్రన్.

నాని బ్లడీ రోమియో షూటింగ్ షురూ..

ఇంతకీ లొకేషన్ ఎక్కడో తెలుసా..?

రీసెంట్‌గా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ప్యారడైజ్ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. అక్టోబర్ 22న నెట్‌ఫ్లిక్స్‌లో కూడా సందడి చేయబోతుంది. కాగా ఇక తన నెక్ట్స్ మూవీ బ్లడీ రోమియో (దీశ్రీశీశీఎ =శీఎవశీ)పై ఫోకస్ షిఫ్ట్ చేశాడు నాని. అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న షూటింగ్ టైం రానే వచ్చింది. ఫిలింనగర్ సర్కిల్ సమాచారం ప్రకారం దేశరాజధాని నగరం ఢిల్లీలో బ్లడీ రోమియో షూటింగ్ మొదలైంది. ఢిల్లీలో వారంపాటు ఈ తొలి షెడ్యూల్ కొనసాగనుందట. ఢిల్లీ షూటింగ్ తర్వాత నాని టీం నెక్ట్స్ షెడ్యూల్ కోసం హైదరాబాద్‌కు పయనం కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇదిలా ఉంటే ఇంతకీ నానితో రొమాన్స్ చేయబోయే భామ ఎవరనేది ఇంకా సస్పెన్స్‌లోనె పెట్టేశారు మేకర్స్.. నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. మేకర్స్ ఈ మూవీని 2027 వేసవి కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. నాని ఈ సారి సూపర్ స్టైలిష్‌గా కనిపించబోతున్నట్టు బ్లడీ రోమియో టీం ఇటీవలే రిలీజ్ చేసిన వీడియో ద్వారా క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. నాని ఇందులో గ్యాంగ్‌స్టర్ నుంచి చెఫ్‌గా మారిన వ్యక్తిగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. స్టైలిష్ హెయిర్ అండ్ బ్లాక్ గూగుల్స్ లో మేకోవర్ అయిన నాని లుక్‌తోపాటు సుజీత్ టీం ఫుడ్ ట్రక్‌పై.. దీశ్రీశీశీఎ =శీఎవశీ.. ఎప్ప్రవ ఖఱ్ఎప్ప్రవఅ ూజూవఅ ూశీశీఅ అని రాసిన వీడియోను షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది.

'జైలర్ 2' బాక్సాఫీస్ సునామీ.. మూడు రోజుల్లోనే రూ.317 కోట్లకు పైగా వసూళ్లు!

సూపర్‌స్టార్ రజనీకాంత్ మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2' థియేటర్లలో భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటూ బాక్సాఫీస్ వద్ద రికార్డుల దిశగా సాగుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.317.15 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'జైలర్ 2' తొలి వారాంతంలోనే భారీ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా తమిళనాడులో రజనీకాంత్‌కు ఉన్న క్రేజ్ ఈ సినిమాకు పెద్ద బలంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లోనూ సినిమాకు మంచి స్పందన లభిస్తుండటంతో పలు ప్రాంతాల్లో థియేటర్లు ప్రేక్షకులతో సందడిగా కనిపిస్తున్నాయి. అందుబాటులో ఉన్న వసూళ్ల అంచనాల ప్రకారం, మూడు రోజుల్లో భారతదేశంలో రూ.169.65 కోట్ల గ్రాస్, రూ.144.60 కోట్ల నెట్ వసూళ్లు నమోదయ్యాయి. విదేశీ మార్కెట్లలోనూ సినిమా మంచి ప్రదర్శన కనబరుస్తుండటంతో ప్రపంచవ్యాప్త వసూళ్లు రూ.317.15 కోట్లకు చేరినట్లు సమాచారం. శనివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 14,604 షోల ద్వారా 'జైలర్ 2' రూ.47.8 కోట్ల నెట్ వసూళ్లు సాధించినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రాంతాలవారీగా వసూళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు 7,802 షోల ద్వారా రూ.34.6 కోట్ల నెట్ వసూళ్లు, తెలుగు రాష్ట్రాలు 2,100 షోల ద్వారా రూ.8.50 కోట్ల నెట్ వసూళ్లు, ఉత్తర భారతదేశంలో 4,554 షోల ద్వారా రూ.4.25 కోట్ల నెట్ వసూళ్లు, కర్ణాటకలో కన్నడ వెర్షన్ ద్వారా 148 షోలతో రూ.45 లక్షల నెట్ వసూళ్లు సాధించినట్టు తెలుస్తుంది. ఈ లెక్కలను బట్టి తమిళనాడులో సినిమా ప్రభావం ఎంత బలంగా ఉందో అర్థమవుతోంది. తెలుగు రాష్ట్రాల్లోనూ గణనీయమైన వసూళ్లు నమోదవడం చిత్ర బృందానికి ఊరటనిచ్చే అంశం. భారతదేశంతో పాటు విదేశీ మార్కెట్లలోనూ 'జైలర్ 2' మంచి వసూళ్లు సాధిస్తున్నట్లు సమాచారం. అమెరికా, బ్రిటన్, గల్ఫ్ దేశాలు, ఆస్ట్రేలియా, మలేషియా వంటి ప్రాంతాల్లో సినిమాకు ఆదరణ లభిస్తోంది. మూడో రోజు ఒక్కరోజే విదేశాల్లో రూ.47.5 కోట్ల గ్రాస్ వసూళ్లు వచ్చినట్లు ట్రేడ్ నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో ఇప్పటివరకు ఓవర్సీస్ మార్కెట్‌లో మొత్తం గ్రాస్ వసూళ్లు రూ.147.50 కోట్లకు చేరినట్లు అంచనా. భారతదేశంలో రూ.169.65 కోట్ల గ్రాస్ వసూళ్లు కలిపితే ప్రపంచవ్యాప్తంగా మొత్తం రూ.317.15 కోట్ల గ్రాస్ నమోదైనట్లు సమాచారం.

రాపో ప్రపంచంలోకి రితేశ్ దేశ్‌ముఖ్

హీరో రామ్ పోతినేని స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం '=ూూూ 23'(వర్కింగ్ టైటిల్). దర్శకునిగా రామ్ డెబ్యూ సినిమా కావడంతో దాదాపు వందకోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మాత కృష్ణ పోతినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఇదిలావుంటే.. ఇందులోని ఓ కీలక పాత్రను బాలీవుడ్ నటుడు రితేశ్ దేశ్‌ముఖ్ పోషిస్తున్నారు. రీసెంట్‌గా ఈ సినిమా షూటింగ్‌లో కూడా ఆయన పాల్గొన్నట్టు చిత్రబృందం సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేసింది. ఏక్ విలన్, రైడ్ 2, రాజా శివాజీ చిత్రాలతో అద్భుతమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న రితేష్ దేశ్‌ముఖ్ తమ సినిమాలో భాగం కావడం పట్ల చిత్రబృందం ఆనందం వెలిబుచ్చింది. ఈ సందర్భంగా షూటింగ్ లొకేషన్‌లో తీసిన ఓ వీడియోను కూడా విడుదల చేశారు. సినిమా కోసం నిర్మించిన భారీ సెట్‌నీ, రితేశ్ దేశ్‌ముఖ్ సెట్‌లోకి అడుగుపెడుతున్న దృశ్యాలను ఈ వీడియో పొందుపరిచారు. ఈ సినిమా ఓ సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరిస్తుందని, రితేష్ పాత్ర విభిన్నంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: తిరునవుక్కరసు, సంగీతం: సామ్ పీఎస్.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512